కోటగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో..
వీక్షించండి చానల్
NS99 CHANNEL
దగా స్థానంలో నిగా వేసే చానల్

దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

# నీలగిరి శంఖారావమ్

సమగ్ర సమాచార దర్శిని
తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ సంపుటి :05 సంచిక :115 ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ గురువారం 20-08-2026 పేజీలు : 4 వెల : రూ. 3/-

## ఆక్రమణలపై క్షేత్రస్థాయి విచారణకు మంత్రి పొంగులేటి ఆదేశం

ఖమ్మం : పల్లెగూడెంలోని ప్రభుత్వ, అసైన్డ్ భూములను అక్రమంగా ఆక్రమించిన వారి నుంచి వెంటనే స్వాధీనం చేసుకుని, గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణలను గుర్తించి వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంలో రూ. 20లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడికీ సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకోసమే భూములను సమీకరించి ఇళ్ల స్థలాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

రూ.61.76 కోట్లతో ప్రగతి పరుగులు...

పల్లెగూడెం సమగ్ర వికాసానికి రూ.61.76 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి ప్రకటించారు. గ్రామంలో ఇప్పటికే రూ.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని, గొల్లగూడెం నుంచి పల్లెగూడెం వరకు ఎన్‌ఎస్పీ కాల్వ గట్టుపై రూ.5.80 కోట్లతో మోడల్ సీసీ రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా, పల్లెగూడెం నుంచి మంగళగూడెం వరకు రూ.55 కోట్లతో చేపట్టే బీటీ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రూ.20 లక్షల వ్యయంతో పంచాయతీ కార్యాలయ భవనాన్ని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నాణ్యతతో పూర్తి చేయడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను మంత్రి అభినందించారు. గ్రామస్థుల విజ్ఞప్తి



మేరకు రూ.12 లక్షలతో నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఈ నెల 31లోగా పింఛన్ల దరఖాస్తు...

అర్హులైన వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనిత సర్పంచ్ చుండూరి సుజన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట వీరభద్రం నాయకులు మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, చావా శివరామకృష్ణ, మద్ది వీరారెడ్డి, వీరెల్లి అప్పారావు, బోడ వెంకన్న సిపిఐ నాయకులు దండి సురేష్, పుచ్చకాయల కమలాకర్, లింగ వెంకట్ నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు , గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని కాదు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని నడుపుతున్నడు



హైదరాబాద్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడపడం లేదని, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీనీ నడుపుతున్నాడని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జీవన్‌రెడ్డి విమర్శించారు. ఈ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన సోదరులు అనుముల తిరుపతిరెడ్డి, కొండల్ రెడ్డి, జగదీష్ రెడ్డి, కృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి డైరెక్టర్‌లు ఉన్నారని అన్నారు. ఈ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్ నగరంతోపాటు, రంగారెడ్డి జిల్లాలోని భూములను ఆక్రమించుకుంటోదని జీవన్‌రెడ్డి ఆరోపించారు. వాళ్లు తలుచుకుంటే ఏ భూమినైనా తమ సొంతం చేసుకుంటున్నారని విమర్శించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు.

## 'టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా'.. సుష్మితా పటేల్ సంచలన ప్రకటన

వరంగల్ : కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే పరకాల నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మితా పటేల్ సంచలన ప్రకటన చేశారు. పరకాల నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా సుష్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పరకాల నియోజకవర్గ రాజకీయాలపై సుష్మితా పటేల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి వ్యవహారశైలిలో మార్పు వచ్చిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు తన తండ్రి కొండా మురళీ కూడా సహకరించారని సుష్మితా పటేల్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టే సమయంలో కొండా మురళీ సహకారం ఉందని అన్నారు. అందుకు ప్రతిఫలంగా కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ నెరవేర్చలేదని ఆరోపించారు.

'హామీ ఇవ్వలేదని ప్రమాణం చేస్తారా?'

కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఇక్కడి మైసమ్మపై ప్రమాణం చేయగలరా? అని సుష్మితా పటేల్ సవాల్ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ మధ్య పోటీ జరుగుతోందని వ్యాఖ్యానించారు.

పరకాల టికెట్‌పై సవాల్

రేవూరి ప్రకాశ్ రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని సుష్మితా పటేల్ ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేయించి ఇప్పుడే ఎన్నికలకు రావాలని



సవాల్ విసిరారు. తమ ఇలాఖాకు వచ్చి తమతో ఎందుకు పెట్టుకుంటున్నారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు.

రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు: సుష్మితా

రేవంత్ రెడ్డి సోదరుడికి సంబంధించిన అవినీతిపై ఇప్పటివరకు రూ.200 కోట్ల వ్యవహారాన్ని మాత్రమే బయటపెట్టానని సుష్మితా పటేల్ ఆరోపించారు. తనపై కౌంటర్ ఇస్తే మరిన్ని విషయాలను బయటపెడతానని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల సమయానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారో, ఉండరో కూడా సందేహమేనని సుష్మితా పటేల్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో బిజెపిని అధికారంలోకి రాకుండా ఆపింది ఎవరు?



భువనగిరి: కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని విమర్శించే స్థాయి కేంద్రమంత్రి బండి సంజయ్‌కు లేదని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ మండిపడ్డారు. బండి సంజయ్ కు చామల రీకౌంటర్ ఇచ్చారు. బిజెపిపై తెలంగాణ ప్రజలకు నమ్మకం లేకపోవడంతో ఆ పార్టీకి అధికారంలోకి రావడంలేదన్నారు. గత పదేళ్లలో మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణను అప్పులపాలు చేశారని విమర్శించారు. బిజెపి, బిఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడ్డాయని, ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు కు ఓట్లు వేస్తే ఎంపిలను బీజేపీకి తాకట్టు పెట్టారని చురకలంటించారు. 18వ లోక్‌సభ చంద్రబాబుపై ఆధారపడి నడుస్తోందని చురకలంటించారు. 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఎవరున్నారని, కెసిఆర్ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి మోదీ కేంద్రంలో ప్రధానమంత్రిగా ఉన్నారని, అలాగే మీ మిత్రుడు కిషన్ రెడ్డి కూడా అధికారంలోనే ఉన్నారని ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా పనిచేశారని, ఆయన తర్వాత బండి ఆ బాధ్యతలు చేపట్టారని, 2023లో బిజెపిని అధికారంలోకి రాకుండా ఆపింది ఎవరు అని, 2018లో మిమ్మల్ని అధికారంలోకి రాకుండా అడ్డుకున్నది ఎవరు? అని ప్రశ్నించారు. మీపై, మీ పార్టీపై నమ్మకం లేదు కాబట్టే ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందన్నారు. కెసిఆర్ పై తెలంగాణ ప్రజలు నమ్మకం కోల్పోయారని, అయితే, పదేళ్లలో బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటూ అక్రమాలకు పాల్పడుతుంటే బిజెపి ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని ప్రశ్నించారు. మొన్న ఎన్నికల్లో అవయవదానంతో బిజెపికి ఎనిమిది ఎంపి స్థానాలు కట్టబెట్టింది బిఆర్ఎస్ కాదా? అని చామల నిలదీశారు. బిజెపి, బిఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకోవడంతో పదేళ్లపాటు బిఆర్ఎస్ పార్టీ నేతలు దోపిడీ చేస్తుంటే బండి సంజయ్ మౌనంగా చూస్తూ ఊరుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణ బీజేపీకి జాతీయ గుర్తింపు తగ్గింది...

హైదరాబాద్, తెలంగాణ బీజేపీలో కొనసాగుతున్న అంతర్గత విభేదాలు, గ్రూపు రాజకీయాలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రస్థాయిలో స్పందించారు. పార్టీ జాతీయ కార్యవర్గంలో తెలంగాణ నేతలకు తగిన ప్రాతినిధ్యం దక్కకపోవడానికి రాష్ట్ర నాయకత్వంలో ఉన్న వర్గపోరాటాలే కారణమని ఆయన విమర్శించారు. రాష్ట్ర నేతల పనితీరు, సమన్వయ లోపం కారణంగానే జాతీయ నాయకత్వం ఈసారి తెలంగాణకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదనే అభిప్రాయాన్ని రాజాసింగ్ వ్యక్తం చేశారు.

ఢిల్లీకి ఫిర్యాదుల సంస్కృతిపై అసంతృప్తి

తెలంగాణ బీజేపీలో ప్రతి చిన్న అంశానికీ నేతలు ఢిల్లీకి వెళ్లి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని రాజాసింగ్ ఆరోపించారు. ఇలాంటి పరిణామాలు పార్టీ బలోపేతానికి ఆటంకంగా మారుతున్నాయని అన్నారు. గతంలో తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ నేతలు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహించారని గుర్తుచేసిన ఆయన.. ప్రస్తుతం ఒక్కరికీ జాతీయ కార్యవర్గంలో అవకాశం దక్కకపోవడం పట్ల ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

"విభేదాలు పక్కనపెట్టి పార్టీ కోసం పనిచేయాలి"

నేతలు ఇకనైనా వ్యక్తిగత విభేదాలు, వర్గ రాజకీయాలను పక్కనపెట్టి పార్టీ



ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని రాజాసింగ్ సూచించారు. నాయకుల మధ్య ఐక్యత ఉంటేనే పార్టీ రాష్ట్రంలో బలపడుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ విస్తరణ కోసం జాతీయ నాయకత్వం ప్రత్యేక వ్యూహాలతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలోనూ పశ్చిమ బెంగాల్ తరహాలో ఐక్య పోరాటం చేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో పార్టీ కోసం సమష్టిగా పనిచేస్తేనే జాతీయ నాయకత్వం నుంచి తగిన గుర్తింపు, బాధ్యతలు లభిస్తాయని రాజాసింగ్ పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్



హైదరాబాద్, రాష్ట్రంలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమస్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. జీతాలు, కనీస సదుపాయాలు లేకుండా పనిచేస్తున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్న ప్రభుత్వం.. వేతనాలు చెల్లించకుండా వాటిని ఉద్యోగాలుగా ఎలా పరిగణిస్తుందని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో లైసెన్స్‌డ్ సర్వేయర్లతో జరిగిన సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇద్దరు లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని,ఆర్థిక ఇబ్బందులే కారణమని ఆరోపించారు.

జీతాలు లేవు.. సౌకర్యాలు లేవు

ప్రభుత్వం ప్రకటించిన 70 వేల ఉద్యోగాల్లో 6 వేల లైసెన్స్‌డ్ సర్వేయర్ల ఉద్యోగాలు కూడా ఉన్నాయని హరీశ్ రావు అన్నారు. అయితే వారికి ఒక్క రూపాయి జీతం ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం సరికాదని విమర్శించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లకు జీతాలు, ఆరోగ్య బీమా, ప్రయాణ భత్యాలు లేవని, సర్వే పనులకు అయ్యే పెట్రోల్ ఖర్చులతో పోలిస్తే వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉందని తెలిపారు. ఎకరాకు రూ.60 చెల్లిస్తే బండి పెట్రోల్ ఖర్చుకు కూడా సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు.

## రుణాలతో ఆదాయం పెరగాలి: భట్టి విక్రమార్క



హైదరాబాద్,తెలంగాణను 2034 నాటికి లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలంటే బ్యాంకింగ్ రంగం కీలక భాగస్వామిగా మారాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రభుత్వ వ్యయంతో మాత్రమే ఈ లక్ష్యాలను చేరుకోలేమని, భారీ ప్రైవేట్ పెట్టుబడులు, బలమైన ఆర్థిక వ్యవస్థ, వినూత్న రుణ విధానాలు అవసరమని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని హాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జరిగిన 50వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రైజింగ్-2047 కేవలం విజన్ డాక్యుమెంట్ కాదని, ప్రజలతో ప్రభుత్వం చేసుకున్న అభివృద్ధి ఒప్పందమని పేర్కొన్నారు.

రైతుల కోసం బ్యాంకింగ్ విధానం మారాలి

రుణాల లక్ష్యాలు ఎంత మేరకు చేరుకున్నామనే అంశంతో పాటు.. ఆ రుణాల వల్ల ఎంత అభివృద్ధి జరిగిందో బ్యాంకులు పరిశీలించాలని భట్టి విక్రమార్క సూచించారు. రుణాల ద్వారా ఎన్ని పరిశ్రమలు వచ్చాయి, ఎన్ని ఉద్యోగాలు కల్పించబడ్డాయి, వ్యవసాయ ఉత్పాదకత ఎంత పెరిగింది, గ్రామీణ ఆదాయాలు ఎంత మెరుగయ్యాయనే అంశాలే బ్యాంకింగ్ పనితీరుకు కొలమానాలు కావాలని అన్నారు. వ్యవసాయం, గ్రామీణ రంగాలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు పునాదులని పేర్కొన్న ఆయన.. రైతులకు అవసరమైన సమయంలోనే రుణాలు అందాలని చెప్పారు. రుణాల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, బ్యాంకింగ్ వ్యవస్థే రైతుల వద్దకు చేరాలని అన్నారు.

రుణం ఇవ్వడమే కాదు.. ఆదాయం పెంచాలి

వ్యవసాయ రుణాలను కేవలం అప్పుగా చూడకుండా.. రైతుల ఆదాయం పెంచే సాధనంగా మార్చాలని భట్టి విక్రమార్క సూచించారు. పాడి పరిశ్రమ, చేపల పెంపకం, ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్, ఆహార శుద్ధి పరిశ్రమల వంటి అనుబంధ రంగాలను కూడా అధికారిక రుణ వ్యవస్థలోకి తీసుకురావాలని అన్నారు. రైతు రుణం చెల్లించలేని పరిస్థితి వస్తే కేవలం రికవరీ చర్యలకే పరిమితం కాకుండా.. రైతు ఆదాయం ఎందుకు తగ్గిందో బ్యాంకులు విశ్లేషించాలని సూచించారు. దిగుబడి, మార్కెట్ సౌకర్యాలు, పంట నిల్వలు, పెట్టుబడి అవసరాలను పరిగణనలోకి తీసుకుని రుణ వ్యూహాలు రూపొందించాలని చెప్పారు. జూన్ 2026 నాటికి వ్యవసాయ రంగానికి రూ.52,337 కోట్ల రుణాలు అందించిన బ్యాంకులను ఆయన అభినందించారు. అయితే రుణాల మంజూరు మాత్రమే కాకుండా.. సరైన సమయంలో విడుదల చేయడం కూడా ముఖ్యమని స్పష్టం చేశారు.

ఎంఎస్ఎంఈలకు సకాలంలో నిధులు

తెలంగాణను భారీ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) కీలక పాత్ర పోషిస్తాయని భట్టి విక్రమార్క అన్నారు. వ్యాపారులకు రుణం మంజూరు కావడం కంటే అవసరమైన సమయంలో డబ్బు అందుబాటులోకి రావడం ముఖ్యమని చెప్పారు. రుణ దరఖాస్తు, ఆమోదం, విడుదల ప్రక్రియలకు స్పష్టమైన గడువులు ఉండాలని ఆదేశించారు. క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ (సీజీటీఎంఎస్ఈ) కింద ఈ త్రైమాసికంలో 16,265 ప్రతిపాదనలకు రూ.4,463 కోట్ల ఆమోదం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ పథకం కింద రుణాలు ఇచ్చే సమయంలో తాకట్టు పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయవద్దని బ్యాంకులకు సూచించారు.



## సంపాదకీయం

గురువారం 20-08-2026

# ఐదేళ్లలో దశాబ్దాల అభివృద్ధి

దేశ ప్రధాని నరేంద్ర మోడీ జాతిని ప్రధానంగా సప్త ధార గురించి ప్రస్తావించారు. గతాని కంటే భిన్నంగా ఈసారి మోడీ తక్కువ సమయం మాట్లాడినప్పటికీ.. అసలైన విషయాలు గురించి ప్రస్తావించారు. గతంలో కరోనా సమయంలో దేశ ప్రధాని ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు. అంతకుముందు మేకింగ్ ఇండియా కార్యక్రమాన్ని అమలులోకి తీసుకొచ్చారుగతంలో కరోనా సమయంలో దేశ ప్రధాని ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు. అంతకుముందు మేకింగ్ ఇండియా కార్యక్రమాన్ని అమలులోకి తీసుకొచ్చారు. ఇప్పుడు ఏకంగా సప్త ధారను ప్రకటించారు. దీని ప్రకారం భారత దేశంలో ఆరోగ్య పరిశ్రమ వేగవంతం కానుందని నరేంద్ర మోడీ ప్రకటించారు. తయారీ రంగం.. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ రంగం.. ఏఐ డీప్ టెక్.. డిఫెన్స్.. కనెక్టివిటీ.. గ్రీన్ బ్లూ ఎకానమీ విస్తరణ.. సాఫ్ట్ పవర్ సెక్టార్ల మీద ప్రధానంగా దృష్టి సారించబోతున్నట్లు ప్రకటించారు. గ్లోబల్ కాంపిటీషన్ తట్టుకునే విధంగా భారతదేశానికి ఈ పాలసీ అత్యంత కీలకమవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.చైనా తయారీ రంగంలో.. అమెరికా ఏఐ డీప్ టెక్ లో.. ఇజ్రాయిల్ డిఫెన్స్ లో.. రష్యా కనెక్టివిటీలో.. యూరప్ దేశాలు గ్రీన్ బ్లూ ఎకానమీలో అద్భుతాలు సాధిస్తున్నాయి. అయితే ఈ రంగాలు మొత్తం భారతదేశంలో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది. ఎందుకంటే ప్రపంచంలోనే అత్యధిక జనాభా భారత దేశంలో ఉంది. పైగా యువశక్తి కూడా ఈ దేశానికి ప్రధాన బలం. అందువల్లే ఈ స్థాయిలో భారత్ ఈ రంగాల మీద దృష్టి పెట్టింది.సప్త ధారలో భాగంగా దశాబ్దాలుగా సాధించాలని అభివృద్ధిని దీని ద్వారా కేవలం ఐదు నుంచి ఏడు సంవత్సరాల లోనే చేసి చూపించవచ్చని నరేంద్ర మోడీ చెబుతున్నారు. ప్రకృతి, తీర ప్రాంతాల వనరుల మీద పెట్టుబడులు పెట్టడం ద్వారా గ్రీన్ బ్లూ ఎకానమీ ని డెవలప్ చేయడానికి ఆస్కారం ఉంటుంది. సాఫ్ట్ పవర్ లో భాగంగా.. భారతదేశ సంస్కృతిని.. సంప్రదాయాలను.. యోగ.. ఆయుర్వేదం.. యునాని వంటి వైద్య విధానాలు విస్తరించి.. భారత బ్రాండ్ మొత్తాన్ని ప్రపంచానికి చాటి చెప్పవచ్చు. తయారీ రంగం.. వ్యవసాయం.. టెక్నాలజీ.. రోడ్ల అనుసంధానం.. డిఫెన్స్ వంటి రంగాలలో భారీగా ఉపాధి అవకాశాలు.. పెట్టుబడులు పెట్టడం ద్వారా.. ఎక్కువ అభివృద్ధి సాధించడానికి ఆస్కారం ఉంటుంది. ఎందుకంటే ఈ రంగాలలో భారతదేశంలో విపరీతమైన అవకాశాలు ఉన్నాయి. పైగా వీటి ఎగుమతులను ఇతర దేశాలకు పంపించడానికి ఆస్కారం ఉంది. అందువల్లే సప్త ధారను నరేంద్ర మోడీ ఈ రంగాలను పదే పదే ప్రస్తావించారు. భవిష్యత్తు కాలంలో వీటి ఆధారంగానే ప్రపంచ మనుగడ సాగుతుంది. అందువల్లే వీటి మీద నరేంద్ర మోడీ దృష్టిపెట్టి.. తన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు.ప్రపంచం మొత్తం ప్రస్తుతం టెక్నాలజీలో దూసుకుపోతోంది. టెక్నాలజీ రంగంలో పెట్టుబడులు పెట్టిన దేశాలు పండగ చేసుకుంటున్నాయి. టెక్నాలజీ ముందుకు నడవాలంటే ఖచ్చితంగా సెమీ కండక్టర్లు ఇప్పుడు చాలా అవసరం. సెమీ కండక్టర్లకు సంబంధించి ప్రపంచ అవసరాలను తైవాన్ తీరుస్తోంది. దక్షిణ కొరియాకు కూడా ఇందులో భాగముంది. అయితే ఇప్పుడు సెమీ కండక్టర్ల తయారీలో భారత్ కూడా ప్రగతిని సాధిస్తుంది. వచ్చే రోజుల్లో సొంతంగా వీటిని తయారు చేసుకోవాలని నిర్ణయించుకుంది. అందువల్ల నరేంద్ర మోడీ తన సప్త ధార కార్యక్రమంలో టెక్నాలజీకి పెద్దపీట వేశారు. ఇక సముద్ర తీర ప్రాంతాలలో పర్యటకానికి ఎక్కువగా ఆస్కారం ఉంటుంది.మాల్దీవులు వంటి దేశం ఆర్థికంగా ఒకప్పుడు బలంగా ఉందంటే దానికి ప్రధాన కారణం తీర ప్రాంత పర్యాటకమే. మనదేశంలో తీర ప్రాంత రాష్ట్రాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. వాటిలో ఇప్పటికీ అనుకున్న స్థాయిలో టూరిజం అభివృద్ధి కాలేదు. ఆ ప్రాంతాలలో పెట్టుబడులు పెట్టి.. టూరిజం డెవలప్ చేస్తే అవకాశాలు పెరుగుతాయి. విదేశీ మారకద్రవ్యం కూడా అధికంగా వస్తుంది. ఈసారి ప్రసంగంలో పాకిస్తాన్ పేరును ప్రధాని మోదీ ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. ఇక చైనా ప్రస్తావన కూడా తీసుకురాలేదు. మన సరిహద్దు ఉగ్రవాదం, సీమాంతర ఉగ్రవాదం గురించి మాట్లాడలేదు. కశ్మీర్ అంశం లేకుండా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం 1998 తర్వాత ఇదే అని చెప్పుకోవచ్చు. ఇది యాదృచ్ఛికం కాదు. పొరుగు దేశాలు తమ పరిధిలోనే ఉన్నాయని, దుస్సాహసానికి అవకాశం లేదని పరోక్షంగా ప్రపంచానికి తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్‌పై ప్రభావం, చైనా వైపు కూడా జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సరిహద్దు ఉగ్రవాదం గణనీయంగా తగ్గిందని, కశ్మీర్ ప్రశాంతంగా ఉందని మోదీ పరోక్షంగా కశ్మీర్, సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రస్తావిచలేదు.ఇక మోదీ ప్రసంగానికి విరుద్ధంగా ఉంది పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రసంగం. పాకిస్తాన్ వైపు నుంచి రా, పీవోకే అల్లర్లు, బలూచిస్తాన్ దాడులు, సింధూ జలాలపై నిందలు భారత్‌పై వేస్తున్నారు. భారత నామస్మరణ లేకుండా పాకిస్తాన్ నేతలు మాట్లాడడం లేదు. భారత్ మాత్రం ఆ దేశం పేరు కూడా ఎత్తకుండా ఉండటం మన నమ్మకానికి నిదర్శనం. ఎదురుపక్షం ఎంత మాట్లాడినా, భారత్ ఆ విషయాలను పట్టించుకోవడం లేదనే సందేశం అగ్నివీర్‌లను ఈ ప్రక్రియలో ఉపయోగించుకునే అవకాశం ఉందని అనుకోవచ్చు. సైన్యంలో శిక్షణ, క్రమశిక్షణ పొంది గ్రామాలకు తిరిగి వచ్చిన వారు సివిల్ డిఫెన్స్‌లో కీలక పాత్ర పోషించగలరు. ఇజ్రాయెల్ తరహాలో సివిలియన్ స్థాయిలో భద్రతా సామర్థ్యం పెంచుకునే దిశగా అడుగులు పడుతున్నాయని చెప్పవచ్చు.రాబోయే ఐదు నుంచి ఏడు ఏళ్లలో గత 50 ఏళ్లలో చేయనంత అభివృద్ధి సాధించాలని ప్రధాని పిలుపునిచ్చారు. సైన్యం, ఆయుధాల తయారీపై కూడా ప్రస్తావన ఉంది. అయితే బాహ్య ముప్పుల కంటే అంతర్గత భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఇది పరిస్థితులు మారాయని, భారత్ తన శక్తిని అంతర్గతంగా, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసుకోవాలని సూచించే వ్యూహాత్మక మార్పు. పొరుగు దేశాలను పట్టించుకోకుండా ఉండటం అంటే వాటిని పూర్తిగా విస్మరించడం కాదు. వాటి ప్రభావం తగ్గిందని, ఇప్పుడు దృష్టి లోపలికి మళ్లించాలని చెప్పే తీరు. అదే సమయంలో కొత్త రకం ముప్పులకు సిద్ధం కావాలని హెచ్చరిక కూడా.మొత్తంగా చూస్తే, 2026 ఎర్రకోట ప్రసంగం కేవలం వేడుక కాదు. భారత్ ఎదుర్కొంటున్న కొత్త వాస్తవాళ్లను, ప్రాధాన్యాలను ప్రతిబింబించే వ్యూహాత్మక ప్రకటన. మౌనం కూడా ఒక రకమైన భాషే. ఈసారి ఆ భాషే ఎక్కువగా మాట్లాడింది. టెక్నాలజీ.. వ్యవసాయం.. రోడ్ల అనుసంధానం వంటి వాటిల్లో భారీగా పెట్టుబడులు గనుక పెరిగితే అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు అవుతాయి. వాటి ద్వారా ఉత్పత్తులు ఇతర దేశాలకు ఎగుమతి చేస్తే భారీగా విదేశీ మారకద్రవ్యం వస్తుంది. తద్వారా దేశం ఆర్థికంగా బలోపేతం కావడానికి ఆస్కారం ఏర్పడుతుంది.ప్రధాని మోదీ చెప్పినట్లు, ఇప్పటి వరకు దశాబ్దాలు పట్టిన అభివృద్ధిని ఈ సప్తధార వ్యూహం ద్వారా 5 నుంచి 7 సంవత్సరాల్లోనే సాధించవచ్చని అంచనా. ఎందుకంటే ఈ ఏడు రంగాలు ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉన్నాయి. ఏఐ, డీప్‌టెక్ తయారీ, వ్యవసాయం, డిఫెన్స్‌లో సామర్థ్యం పెంచుతుంది. కనెక్టివిటీ గ్రీన్, బ్లూ ఎకానమీ, ఫుడ్ ప్రాసెసింగ్‌కు మార్కెట్లను తెరుస్తుంది. సాఫ్ట్ పవర్ భారత ఉత్పత్తులు, సేవలకు ప్రపంచ ఆమోదం పెంచుతుంది.

# టివిలో యాడ్స్‌కి అదుపు లేదిక !

హైదరాబాద్,టివి కార్యక్రమాలు చూసేవాళ్లకు వాటిలో వచ్చే వాణిజ్య ప్రకటనల సందడి గురించి బాగా తెలుసు. సీరియళ్లు చూసేవారికైతే కథ నడిచేది తక్కువ, ప్రకటనల హోరు ఎక్కువ అనేది అనుభవమే. పుణె సందర్శనలో పార్లమెంట్ సభ్యురాలు సుప్రియా సూలేను ఓ పెద్దావిడ అడ్డగించి 'అర్ధ గంట సీరియల్లో ఇరవై నిముషాలు యాడ్స్ వస్తున్నాయి. వాటిని చూడడానికేనా మేము డబ్బు కట్టేది?' అని సీరియస్ గా అడుగుతూ నిలదీసింది. ఆమె కోపానికి అందరూ చాటుగా నవ్వుకోగా ఎంపి మాత్రం 'సరే చూస్తానమ్మా!' అని సమాధానపరచారు. పోయిన అక్టోబర్‌లో జరిగిన ఈ సంఘటన దృశ్యం వైరల్ అయింది. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం టివిల్లో యాడ్స్‌పై పరిమితిని ఎత్తివేసే నిర్ణయం ఇటీవల తీసుకుంది. గజెట్‌లో రాగానే అది అమలవుతుంది. ఇక టివి వాళ్లు తమ కార్యక్రమ ప్రసారాల్లో ఎంత సేపైనా వాణిజ్య ప్రకటనలను ఇవ్వవచ్చు.ఇదే మే నెలలో టివి ఛానళ్లవారు ఢిల్లీ హైకోర్టులో యాడ్స్‌పై సమయ నిబంధనని ఎత్తివేయాలని పిటిషన్ వేశారు. వీక్షకుల పక్షాన నిలిచిన న్యాయస్థానం ఆ పిటిషన్‌ను విచారణకు స్వీకరించలేదు. ఆ తర్వాత మూన్నెళ్లకే కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ అధికారికంగా ఆ హద్దును చెరిపేసింది. కోర్టు కుదరదన్న అభ్యర్థనను ప్రభుత్వం స్వయంగా చేసి పెట్టడం వింతైన విషయమే. వీక్షకులు ప్రకటనల జోరుకు తలలు పట్టుకుంటే సర్కారు నిర్ణయం ఇలా ఉంది.మన దేశంలో 1994 లో కేబుల్ టివి నెట్ వర్క్ చట్టం వచ్చింది. ఆ రోజుల్లో ఒక ఏరియాలోని ఇళ్లకు కేబుల్ ద్వారా టివి లకు కనెక్షన్లు ఇచ్చి ప్రసారాల్ని అందజేయడం కొందరికి జీవనోపాధిగా ఉండేది. పదేళ్ల కాలంలో ప్రైవేటు ఛానళ్ల సంఖ్య పెరిగిపోయింది. దాంతో ప్రభుత్వం కేబుల్ టివి నెట్ వర్క్ రూల్స్‌ను సవరిస్తూ సిటిఎండబ్ల్యు రెగ్యులేషన్ యాక్ట్ 2005ను తెచ్చింది. టివి ఛానళ్లలో ఒక గంటకు 12 నిమిషాల వాణిజ్య ప్రకటనలు ఉండాలనే నిబంధన దానిలో ఉంది. 10 నిమిషాలు వాణిజ్య ప్రకటనలు, మిగితా 2 నిమిషాలు సొంత ప్రకటనలు ఇచ్చుకోవాలి. డైరెక్ట్ టు హోమ్ (డిటి హెచ్) రావడంతో అంతా మారిపోయింది. టివి ప్రసారాలు దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తల చేతుల్లోకి వెళ్లిపోయాయి. తమ ప్రసారాలు మొదలై ఇరవై ఏళ్లయిన సందర్భంగా టాటా ప్లే సంస్థ ప్రముఖ జానపద కళాకారులతో ఓ చక్కని గీతాన్ని విడుదల చేసింది.ప్రస్తుతం ఛానళ్ల సంఖ్య 900కు పైగా పెరిగిపోవడం, మరోవైపు ఓవర్ ద టాప్ (ఒటిటి) ప్లాట్ ఫామ్స్ రావడం వల్ల ఛానళ్ల ఆదాయం తగ్గిపోయి, వాటి ఉనికికే ప్రమాదం ఉన్నందువల్ల ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని ప్రభుత్వం చెబుతోంది. ఒటిటి ప్రసారాల్లో వచ్చే ప్రకటనలపై ప్రభుత్వం ఎలాంటి నిబంధనలను విధించే అవకాశం లేదు. అలాంటప్పుడు టివి ఛానళ్లపై ఈ వివక్ష ఎందుకు అన్నట్లుగా ప్రభుత్వ ఆలోచన ఉంది. ఇదిలా ఉంటే అసలు ఇన్నాళ్లు ఏ ఛానల్ అయినా ప్రభుత్వం విధించిన గంటకు 12 నిమిషాల ప్రకటనల నిబంధనను పాటించాయా అని చూస్తే దేని దారి దానిదే అనిపిస్తుంది. వీక్షకులు ఎక్కువగా ఉన్న ఛానళ్లు అడ్డు అదుపు లేకుండా కార్యక్రమాలను ప్రకటనలతో నింపేస్తుంటే ఆదరణ లేని ఛానళ్లు



ప్రకటనలు లేక బోసిపోతున్నాయి.ప్రముఖ ఛానళ్ల ఆదాయం పెరగగా సాధారణ ఛానళ్ల బతుకు గండమైపోయింది. నిజానికి గత నిబంధనని ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేస్తే ప్రముఖ ఛానళ్లు వదిలేసుకున్న ప్రకటనలవల్ల చిన్న ఛానళ్ల ఆదాయం పెరిగేది.ప్రముఖ ఛానళ్లలో వార్తలు సకాలంలో వివరంగా వస్తాయని ఆశిస్తే గంటలో 40 నిముషాలు ప్రకటనలతో గడుస్తోంది. ప్రకటనలు కొనసాగుతుండగా స్క్రోలింగ్‌లో వచ్చే వాక్యాలే వార్తలు అవుతున్నాయి. వార్తలు సాగుతుండగా ప్రసారాల స్క్రీన్ సైజు తగ్గిపోయి ఎల్ ఆకారంలో ప్రకటనలు వస్తుంటాయి. చిన్న టివిల్లో అసలు ప్రసారం సరిగ్గా కనబడదు. స్క్రోలింగ్ లో కూడా వార్తల, ప్రకటనల వాక్యాలు కలిసిపోతుంటాయి. ఇలా ఏదో రూపం లో టివి నడిచినంతసేపు ప్రకటనలు తోడు పడుచులా వస్తూనే ఉంటాయి.టివి ప్రసారాల్లో న్యూస్ ఛానళ్లు తప్ప ఏవీ ఉచితంగా లభించడం లేదు. అవసరమైన ఛానళ్ల ధర ప్రకారం వినియోగదారులు డబ్బులు చెల్లిస్తున్నారు. వాణిజ్య ప్రకటనలపై పూర్తి స్వేచ్ఛ మాత్రం ఛానల్ కే ఉంటోంది. టెలికాం సేవల పర్యవేక్షణకై 1997 లో ఏర్పడిన టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కి డిటిహెచ్ సర్వీసుల నియంత్రణ బాధ్యత కూడా అప్పగించబడింది. ఈ ప్రసారాలపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయమని టివి స్క్రీన్‌పై అప్పుడప్పుడు స్క్రోలింగ్ వస్తుంటుంది. టివిల్లో హద్దు మీరిన వ్యాపార ప్రకటనలతో విసిగిపోతున్నామని వరసగా ట్రాయ్ కు ఫిర్యాదులు అందుతున్నాయి. ఇప్పుడు ఆ అవకాశం కూడా లేకుండా పోయింది.టివి ప్రసారాలంటే వాణిజ్య ప్రకటనలే అనే కాలం ఇప్పటికే వచ్చేసింది. ఏదో కొద్ది సమాచారం కోసం వీక్షకులు యాడ్స్ చూస్తూ కూచునేలా ఛానళ్లు తయారు చేశాయి. అన్ని ప్రకటనల్లో అందరికి పనికొచ్చేవి ఒకటి రెండు తప్ప ఉండవు. ఒకే ప్రకటనను గంటలో పదిసార్లు చూయించి విసుకు, చిరాకు తెప్పిస్తున్నారు. ఆదాయమే లక్ష్యంగా పని చేస్తున్న ఛానళ్లు ముమ్ముందు యాడ్స్ ఫ్రీ ప్రసారాలు మొదలు పెట్టి చార్జీలు పెంచవచ్చు. ఇప్పటికే ఒటిటిలు ఆ బాట పట్టాయి. వాణిజ్య ప్రకటనలను వద్దనుకునేవారు సుమారు 50% ఎక్కువ చెల్లించమని అవి కొత్త స్కీమ్ తెచ్చాయి. హద్దు లేని ప్రకటనల విధానం టివి ప్రసారాల్లో కొత్త మార్పులు తేవచ్చు.

# రేవంత్ మార్క్ సింగిల్ హ్యాండ్ ఫైట్

హైదరాబాద్, తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న పొలిటికల్ వార్ రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో ప్రతిపక్షం ప్రభుత్వంపై దాడిని పీక్స్‌కు తీసుకెళ్లింది. టెస్సరాక్ట్ భూ కేటాయింపుల వివాదం, మూసీ ప్రక్షాళన వ్యయం, సీఎం రేవంత్ రెడ్డి సోదరుల ప్రమేయం, లగచర్ల ఘటన, హైడ్రా కూల్చివేతలు తదితర అంశాలను ఆసరాగా చేసుకుని ప్రతిపక్షం రోజుకో ప్రెస్‌మీట్, సోషల్ మీడియా క్యాంపెయిన్లతో హోరెత్తిస్తోంది. అయితే, ఈ స్థాయి పొలిటికల్ అటాక్‌ను ఎదుర్కొని, ప్రభుత్వ ఇమేజ్‌ను కాపాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీ వైపు స్పష్టమైన కమ్యూనికేషన్ గ్యాప్ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.బీఆర్ఎస్ నేతలు గుప్పించే పొలిటికల్ ఆరోపణలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ప్రధానంగా పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఒక్కరే మీడియా ముందుకు వస్తున్నారు. అయితే, శ్రీధర్ బాబు శైలి అత్యంత విద్యావంతమైనది, సాంకేతికాంశాల చుట్టూ తిరిగేది. ఆయన పాలసీ రూల్స్, చట్టపరమైన నిబంధనలను కూలంకషంగా వివరించినప్పటికీ.. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అగ్రెసివ్ , మాస్ పొలిటికల్ అటాక్‌ను కౌంటర్ చేయడానికి ఆ వివరణలు సరిపోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పొలిటికల్ ఆరోపణలకు సమాధానం పొలిటికల్ లాంగ్వేజ్‌లోనే ఉండాలి తప్ప, కేవలం టెక్నికల్ డిఫెన్స్ ఇవ్వడం వల్ల ప్రతిపక్షాలు సృష్టించే నెరేటివ్ జనాల్లోకి బలంగా వెళ్లే ప్రమాదం ఉందనేది క్యాడర్ భావన.రేవంత్ కేబినెట్‌లో బలమైన వాగ్ధాటి, ప్రతిపక్షాలను ఉతికిఆరేయగల సీనియర్ నేతలు, మంత్రులు ఉన్నప్పటికీ.. ప్రతిపక్ష దాడిని ఎదుర్కొనే విషయంలో వారు మౌనం దాల్చడం గమనార్హం. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడిన పలువురు కీలక నేతలు, ప్రస్తుతం తమ తమ శాఖలకే పరిమితమవుతున్నారు తప్ప, ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే బాధ్యతను తమ భుజాన వేసుకోవడం లేదు. దీని వెనుక పార్టీలోని అంతర్గత విభేదాలు, సమన్వయ లోపం ఉందా? లేక సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగే వరకు వేచి చూసే ధోరణి ఉందా? అనేది కాంగ్రెస్ వర్గాల్లోనే చర్చనీయాంశంగా మారింది.నేటి రాజకీయాల్లో సోషల్ మీడియానే ప్రధాన ఆయుధం. కేటీఆర్, హరీష్ రావు ప్రతి ఆరోపణను ఎక్స్ , యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్‌లలో ప విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా వింగ్ అత్యంత సమర్థవంతంగా ప్రతికూల వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్ సోషల్ మీడియా వింగ్ మాత్రం దానికి తగిన స్థాయిలో, అంతే వేగంగా డిఫెన్స్ లేదా కౌంటర్ అటాక్ చేయలేకపోతోంది. సాంకేతిక ఆధారాలతో కౌంటర్ వీడియోలు వదలడంలో కాంగ్రెస్ తీవ్రంగా వెనుకబడిపోయిందిప్రభుత్వంపై ఆరోపణలు వచ్చిన ప్రతిసారీ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా బహిరంగ సభల్లో లేదా ప్రత్యేకంగా నిర్వహించే సమావేశాల్లో తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. అయితే, ఒక ముఖ్యమంత్రి ప్రతి చిన్న ఆరోపణకూ సమాధానం చెప్పుకుంటూపోవడం రాజకీయంగా సరైన వ్యూహం కాదనేది పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ మాట. సీఎంకు మద్దతుగా ద్వితీయామ్నాయ నాయకత్వం , అధికారిక ప్రతినిధులు, మంత్రులు రంగంలోకి దిగి రోజువారీ దాడులను తిప్పికొట్టాలి. కానీ, కాంగ్రెస్‌లో సీఎం ఒక్కరే మాట్లాడటం, మిగిలిన వారంతా ప్రేక్షక పాత్ర పోషించడం వల్ల కేటీఆర్, హరీష్ రావుల దాడి మరింత పదునెక్కుతోంది. ప్రతిపక్షం చేసే దాడిని తక్కువగా అంచనా వేయడం అధికార పార్టీకి ఎప్పుడూ ప్రమాదకరమే. కేవలం దుద్దిళ్ల శ్రీధర్ బాబు సాంకేతిక వివరణలతో సరిపెట్టకుండా.. అగ్రెసివ్ పొలిటికల్ వాయిస్ ఉన్న నేతలతో ఒక 'కమ్యూనికేషన్ వార్ రూమ్'ను కాంగ్రెస్ వెంటనే ఏర్పాటు చేయాల్సి ఉంది. కేటీఆర్, హరీష్ రావుల మైండ్ గేమ్‌కు చెక్ పెట్టాలంటే.. కాంగ్రెస్ తన కమ్యూనికేషన్ గ్యాప్‌ను భర్తీ చేసుకుని, కలెక్టివ్ అటాక్ మోడ్‌లోకి రావడం తక్షణ అవసరమని ఎక్కువ మంది భావిస్తున్నారు.

# ఒకరికి ఒకటే ఓటు..కొత్త ఏఐ సాఫ్ట్‌వేర్‌తో డూప్లికేట్లకు చెక్



హైదరాబాద్:కన్యాకుమారిలో ఓటు హక్కు ఉన్న వారు హైదరాబాద్‌లో, అమలాపురంలో ఓటు వేసి తరువాత హైదరాబాద్‌లో కూడా ఓటు వేస్తామనే రోజులు ఇక మరిచిపోవాల్సిందే. అదొక గతంలా చర్చించుకోవడం తప్ప రెండు చోట్ల ఓట్లు వేసే రోజులు భవిష్యత్తులో ఉండవని ఎన్నికల అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో బోగస్, చిరునామా మారిన వారు, చనిపోయిన వారు, ఒకటికి మించి పలు చోట్ల ఓటు ఉన్న వారిని తొలగిస్తున్న విషయం తెలిసిందే. తెలంగాణలో సోమవారం సర్ - 2026 ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించారు. ఈ జాబితాలో సుమారు 73 లక్షల ఓటర్లు తగ్గిపోయారు. మిగిలిన ఓటర్లలో మరో 92 లక్షల మంది ఓటర్ల వివరాలలో అనేక వ్యత్యాసాలు ఉన్నాయి. 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నారు. ఇదిలా ఉంటే మరో మూడు నెలల్లో అత్యాధునిక ఏఐ సాఫ్ట్‌వేర్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ అందుబాటులోకి తీసుకురానున్నది. ఏఐ సాఫ్ట్‌వేర్ సాయంతో మరింత వడపోత ఉంటుందని, వంద శాతం పక్కాగా జాబితా తయారు అవుతుందని ఒక ఎన్నికల అధికారి వ్యాఖ్యానించారు. ఈ సాఫ్ట్‌వేర్ అన్ని రాష్ట్రాల ఓటర్ల జాబితాలను జల్లెడ పడుతుందని, పక్కాగా ఓటర్ల జాబితా సిద్ధం చేస్తారని చెబుతున్నారు. ఏపీలో ఓటు హక్కు ఉన్నవారు తెలంగాణ లేదా కర్నాటక రాష్ట్రంలో ఓటు హక్కు కలిగి ఉండటం అసాధ్యమంటున్నారు. ఒకటికి మించి ఓటు హక్కు కలిగి ఉన్నట్లు నిరూపణ అయితే జైలు శిక్ష అనుభవించడంతో పాటు జరిమానా కట్టాల్సి ఉంటుందని తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో బీఎల్ఓ లు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఎవరైనా సరే ఒక చోటే ఓటు నమోదు చేయడం లేదా ఫారాలను అందచేయాలని సూచించారు. దీంతో ఈ మూడు జిల్లాల్లో నివసించే ఆంధ్ర, రాయలసీమ, ఉత్తరాంధ్రతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు రాజస్థాన్, బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌లకు చెందిన ఓటర్లు తమ స్వస్థలంలోనే ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. బీఎల్వోలు ఫారాలను పంపిణీ చేసినా, వాటిని నింపి తిరిగి అందచేయలేదు. వీరిలో చనిపోయిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన పౌరులు కూడా ఉన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ జిల్లా పరిధిలోని మెజారిటీ అసెంబ్లీ నియోజకవర్గాలలో 40 శాతానికి తక్కువ కాకుండా ఓటర్లు తొలగింపునకు గురయ్యారు. ఓటరు నమోదు దరఖాస్తులు వెనక్కి ఇవ్వని వారు హైదరాబాద్‌లో 40.99 శాతం, మేడ్చల్‌లో 35.97 శాతం, రంగారెడ్డి 34.79 శాతం ఉన్నారు. వీరిలో తెలంగాణ వాసులు కూడా ఉన్నారు. ఊళ్లలో వ్యవసాయ భూమి, పక్కా ఇళ్లు ఉన్న వారు హైదరాబాద్ బదులు అక్కడే నమోదుకు మొగ్గు చూపారని అధికారులు చెబుతున్నారు. గ్రామంలో ఓటు హక్కు ఉండటం మూలంగా ప్రభుత్వ ప్రయోజనాలు పొందడంతోపాటు భూములకు రక్షణ ఉంటుందనే భరోసాతో హైదరాబాద్ లో ఓటు హక్కును వదులుకున్నారని అంటున్నారు. ఓటు హక్కు లేని కారణంగా గ్రామంలో సర్పంచి విలువ ఇవ్వడం లేదనే కారణంతో కూడా పలువురు హైదరాబాద్ లో నింపిన ఫారాలను వెనక్కి ఇవ్వలేదంటున్నారు. ఇలా పలు కారణాలతో మూడు జిల్లాల్లో ఓటర్ల సంఖ్య గణనీయంగా పడిపోయిందని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు.

### సిద్ధమవుతున్న ఏఐ సాఫ్ట్‌వేర్

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్నడూ లేని విధంగా దేశ చరిత్రలో తొలిసారి కేంద్ర ఎన్నికల కమిషన్ అత్యాధునిక ఏఐ సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నది. దీని సాయంతో బోగస్, నకిలీ, ఒకటికి మించి ఉన్న ఓటర్ల వివరాలు తొలగిస్తారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చివరి విడత సర్ కొనసాగుతున్నది. ఈ ప్రక్రియ పూర్తయ్యేలోగా కొత్త సాఫ్ట్‌వేర్‌ను తీసుకురావాలనే ప్రయత్నంలో ఉన్నట్టు సమాచారం. ఒక వ్యక్తికి ఒకటికి మించి ఓటు హక్కు లేకుండా ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేయనున్నారు. ఒక వ్యక్తికి ఒకటికి మించి ఏ రాష్ట్రంలో ఉన్నా ఇట్లే పట్టేసి ఆ వివరాలను తెలియచేస్తుంది. దీంతో పాటు చనిపోయిన వారి పేర్లు కూడా వెల్లడిస్తుంది. డెమోగ్రాఫిక్ ప్రకారం సదరు ఓటరు భారతీయుడేనా లేక ఇతర దేశస్తుడా అనేది కూడా స్పష్టం చేస్తుంది. ఈ ఏఐ సాఫ్ట్‌వేర్ కోసం ప్రభుత్వానికి చెందిన అన్ని విభాగాల నుంచి వివరాలు స్వీకరించడంతో పాటు జనన, మరణ ధృవీకరణ రిజిస్ట్రార్ నుంచి సమాచారం సేకరిస్తుంది. 360 డిగ్రీల కోణంలో పనిచేయనున్న ఏఐ సాఫ్ట్‌వేర్‌తో నకిలీ, బోగస్, చనిపోయిన ఓటర్ల బెడద ఉండదంటున్నారు. దీని సాయంతో తెలంగాణ, ఆంధ్రా ఓటర్లను భవిష్యత్తులో జల్లెడ పట్టనున్నారు. ఆ తరువాత మిగతా రాష్ట్రాలతో సరిపోల్చి, అనర్హుల పేర్లను తొలగించనున్నట్లు ఒక ఎన్నికల అధికారి వివరించారు.

### విద్యార్థులు బీ అలర్ట్...

దేశంలో ప్రస్తుతం పాస్ పోర్టు కోసం ఆధార్‌ను కీలక పత్రంగా పరిగణిస్తున్నారు. సర్ పూర్తయిన తరువాత ఆధార్ బదులు ఓటర్ ఐడీ కార్డును పాస్‌పోర్ట్ జారీ కోసం ప్రామాణికంగా పరిగణించే అవకాశాలు మెండుగా ఉన్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల కమిషన్ చేపడుతున్న చర్యలు, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుందని అంటున్నాయి. పశ్చిమ బెంగాల్, బీహార్, మహారాష్ట్ర రాష్ట్రాలలో సంక్షేమ పథకాలకు ఓటర్ ఐడీనే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఓటరు ఐడీ ఆధారంగానే పథకాలు అమలు చేస్తామని ఇటీవల కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రజలను అప్రమత్తం చేసిన విషయం విదితమే. పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ ఐడీ లేని కారణంగా (సర్ జాబితాలో పేరు లేకపోవడం) ఒక పత్రిక ఎడిటర్ పాస్‌పోర్ట్ రెన్యువల్ నిలిచిపోయిన విషయం తెలిసిందే. సర్ ప్రక్రియ పూర్తయిన తరువాత పాస్‌పోర్ట్ జారీ కోసం ఓటర్ ఐడీని ప్రామాణికంగా తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయవచ్చునే చర్చ కూడా విస్తృతంగా జరుగుతోంది. ఎన్నికల కమిషన్ అధికారులు అంతర్గతంగా ఇదే అంశాన్ని చర్చించుకుంటున్నారు.

### టాలీవుడ్ ఇండస్ట్రీ ఆంధ్రాకు జై...

హైదరాబాద్ నగరంలో చిత్ర పరిశ్రమకు చెందిన అనేక మంది నివాసం ఉంటున్నారు. ఇక్కడ, ఆంధ్రలోని తమ సొంత ఊళ్లలోనూ ఓటు హక్కు కలిగి ఉన్నవారూ ఉన్నారు. ఏదో ఒక ప్రాంతంలోనే ఓటు హక్కు కలిగి ఉండాలని, రెండు చోట్లా ఓటు హక్కు కలిగి ఉన్నట్లు నిరూపణ అయితే జైలు శిక్ష తప్పదని ఎన్నికల కమిషన్ హెచ్చరించిన నేపథ్యంలో టాలీవుడ్ కు చెందినవారు అప్రమత్తం అయ్యారు. హైదరాబాద్ బదులు ఆంధ్రాలో ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఆస్తులు, భూములు, బంధువులు అక్కడే ఉండడం మూలంగా మొగ్గు చూపారంటున్నారు. దీంతో జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గంలో సినిమా పరిశ్రమకు చెందిన వారి ప్రభావం రానున్న మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఉండదనే అంచనాలు వెలువడుతున్నాయి. చిత్ర పరిశ్రమకు చెందిన 80 శాతం మంది హైదరాబాద్ బదులు ఆంధ్రాను ఎంపిక చేసుకున్నారని ఒక ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

# మాజీ మంత్రి కుమారుడికి పెళ్లి ఇష్టం లేదా..

విజయవాడ, వైసీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబంపై సొంత కోడలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ కుటుంబ వ్యవహారం కాస్త రచ్చకు దారితీసింది. ఆ కుటుంబ సభ్యులు 11 మందిపై పోలీసులు కేసు నమోదు కూడా చేశారు. ఒకవైపు ఈ కేసు విచారణ కొనసాగుతుండగా.. ఆ కుటుంబానికి చెందిన వ్యక్తిగత వ్యవహారం సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చింది. ఆ కుటుంబ సభ్యుల మధ్య జరిగిన సంభాషణకు సంబంధించి వీడియో వైరల్ అవుతోంది. మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడికి ఇష్టం లేని పెళ్లి చేశారని వెలుగు చూస్తోంది ఆ వీడియోలో. ఏకంగా జోగి రమేష్ కుమారుడు రాజీవ్ తనకు ఈ పెళ్లి ఇష్టం లేదన్నట్టు చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. అనవసరంగా తనను ఒత్తిడి చేసి పెళ్లి చేయించారని ఆయన మాట్లాడుతున్న అంశాలకు సంబంధించి వీడియో వైరల్ అవుతోంది.మొన్న మధ్యన మాజీమంత్రి జోగి రమేష్ కుటుంబం పై ఆయన కోడలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. తన అత్తవారు ఇంట తనకు మానసికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. తీవ్రంగా హింసిస్తున్నారని.. గృహ హింసకు పాల్పడ్డారని.. ఒకటి రెండుసార్లు హత్య ప్రయత్నం చేశారని ఆమె ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే జోగి రమేష్ మాజీ మంత్రి కావడం.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కావడం తీవ్ర చర్చకు దారితీసింది. పైగా ఆమె తెలంగాణకు చెందిన యువతి కావడంతో తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది ఈ ఘటన. అయితే దీనిని రాజకీయ కుట్రగా అభివర్ణించారు జోగి రమేష్ కుటుంబ సభ్యులు. కానీ గత కొంతకాలంగా జరుగుతున్న వ్యవహారాలతోనే బాధితురాలు బయటకు వచ్చినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. కేవలం జోగి రమేష్ కుటుంబ సభ్యులు మాత్రమే కాదు సమీప బంధువులు 11 మంది తనపై వేధింపులకు గురి చేశారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దానిపై పోలీసులు కేసు నమోదు చేశారు.అయితే తాజాగా ఈ ఘటనకు సంబంధించి నిందితుల్లో ఒకడైన జోగి రమేష్ కుమారుడు రాజీవ్ తనకు ఈ పెళ్లి ఇష్టం లేదని.. కుటుంబ సభ్యుల బలవంతంగా ఈ పెళ్లికి ఒప్పించారని చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చింది. అయితే ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదైన తర్వాత జోగి రమేష్ కోడలి కుటుంబ సభ్యులకు జరిగిన చర్చలు బయటకు వచ్చాయి. అసలు తనకు ఈ వివాహం ఇష్టం లేదని.. అర్ధరాత్రి దాటిన తర్వాత వేకువ జాము వరకు తనకు వైట్ వాష్ చేశారని.. బలవంతంగా ఒప్పించారంటూ జోగి రమేష్ కుమారుడు రాజీవ్ తండ్రి పై తిరగబడుతున్న వీడియోలకు సంబంధించిన దృశ్యాలు ఇప్పుడు బయటకు వచ్చాయి.. అయితే ఆ కుటుంబంలో అంతర్గతంగా జరిగిన చర్చలు బయటకు రావడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే సొంత కుటుంబ సభ్యులే ఈ వీడియో లిఫ్ట్ చేశారని అర్థం అవుతోంది. కాగా ఈ సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

# దేశవ్యాప్తంగా 450కి పైగా రెస్టారెంట్ల ఏర్పాటే లక్ష్యం

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రీమియం క్విక్ సర్వీస్ రెస్టారెంట్ బ్రాండ్ జర్మన్ డోనర్ కబాబ్ భారత్లోకి అధికారికంగా ప్రవేశించింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఫిల్మ్ నగర్ లో దేశంలోనే తొలి ఔట్లెట్ను ప్రారంభించింది. భారత్లో మాస్టర్ ఫ్రాంచైజీ భాగస్వామిగా జీబీసీ ఇండియా వ్యవహరిస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా ప్రారంభమైన కార్యకలాపాలను దశలవారీగా దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందించింది. దీర్ఘకాలంలో భారత్లో 450కి పైగా రెస్టారెంట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సొంత ఔట్లెట్లతో పాటు ఫ్రాంచైజీ విధానంలోనూ రెస్టారెంట్లను ఏర్పాటు చేయనుంది. భారత్లో కేవలం రెస్టారెంట్ చైన్ ను ఏర్పాటు చేయడం కాకుండా డోనర్ ఫుడ్ కేటగిరీని మరింత అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని జర్మన్ డోనర్ కబాబ్ ఇండియా సీఈఓ విక్రాంత్ తోమర్ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డోనర్ అనుభవాన్ని భారతీయ వినియోగదారులకు అందించనున్నట్లు చెప్పారు. హైదరాబాద్లో తొలి ఔట్లెట్ అనంతరం మొహాలి, చండీగఢ్తో పాటు ఇతర టియర్-1, టియర్-2 నగరాల్లో కార్యకలాపాలను విస్తరించనున్నట్లు సంస్థ తెలిపింది. రుచి, తాజాదనం, నాణ్యతతో పాటు ప్రోటీన్ ఆధారిత ఆహార ఎంపికలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొంది. భారత్లో యువతను ఆకట్టుకునేలా సంగీతం, ఫ్యాషన్, క్రీడలు, ఫిట్నెస్, వినోదంతో బ్రాండ్ను అనుసంధానం చేయనున్నట్లు తెలిపింది. ప్రముఖ సంగీత కళాకారుడు, నటుడు, దర్శకుడు పర్మిష్ వర్మను సాంస్కృతిక భాగస్వామిగా నియమించుకున్నట్లు వెల్లడించింది.

## లక్షల మందిని ఆగం చేసిన మంత్రి పొంగులేటి రాజీనామా చేయాలి

మేడ్చల్,లక్షల మందిని ఆగం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తక్షణమే నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. దరఖాస్తులు లేకుండా ఎట్లైతే నిషేధిత జాబితాలో చేర్చారో అట్లనే తొలగించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేసారు.మంగళవారం నాడు మల్కాజ్గిరి జిల్లా వాజ్ పేయి నగర్ హనుమాన్ టెంపుల్ గ్రౌండ్ లో జరిగి లో 22ం నిషేధిత భూముల బాధితుల సభలో అయన పాల్గోన్నారు.హరీష్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలకు ఎందుకు శిక్ష? 2008లో యూఎల్సీ రద్దయిన తర్వాత, మళ్లీ ఇప్పుడు ఈ భూములను రాత్రికి రాత్రి నిషేధిత జాబితాలో ఎందుకు పెట్టారు? ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే 7,500 జీవోలతో, మేడ్చల్ జిల్లాలో 6,000 జీవోలతో లక్షలాది ఆస్తులను అడ్డగోలుగా నిషేధిత జాబితాలో చేర్చారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు తన చేతిలోకి రావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా అధికారులను ఆదేశించి రాత్రికి రాత్రే ఈ ఆస్తులను బ్లాక్ చేయించారని అన్నారు.ఈ నిర్ణయంతో లక్షలాది అపార్ట్మెంట్లు, ఇళ్లు, ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజలను ఆగం చేసింది. దొంగతనం చేసిన దొంగ దొరికిపోయాక.. సారీ చెబితే చేసిన నేరం మాఫీ అయిపోతుందా? తప్పుకు శిక్ష పడాల్నా వద్దా? ఈరోజు నువ్వు చేసిన ఉద్దేశపూర్వక తప్పుకు లక్షల మంది ప్రజలు ఆగమయ్యారు. నిషేధిత జాబితా నుంచి ఆస్తులను తొలగించాలంటే 30 శాతం కమిషన్ అడుగుతున్నారట.. ఇది ముమ్మాటికీ 30 పర్సెంట్ కమిషన్ గవర్నమెంట్.పైగా ఆస్తులను 22ం నుంచి తీయాలంటే, ల్యాండ్ డెవలప్మెంట్ కూడా తమకే అప్పజెప్పాలని బ్లాక్ మెయిల్ చేస్తూ కండిషన్లు పెడుతున్నారని అన్నారు.అసలు నిషేధిత జాబితాలో భూములను పెట్టాలని చెప్పింది ఎవరు? దీనికి బాధ్యులు ఎవరు? తక్షణమే తేల్చాలి. ప్రజల ఈ కష్టానికి కారణమైన మంత్రులు.. అధికారుల పేరు చెప్పి తప్పించుకుంటామంటే మేము చూస్తూ ఊరుకోం. కుక్క తోకను ఆడిస్తదా లేక తోక కుక్కను ఆడిస్తదా? పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెబితేనే అధికారులు భూములను నిషేధిత జాబితాలో పెట్టారు తప్ప వాళ్లంతట వాళ్లు చేయలేదు.లక్షల మందిని ఆగం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తక్షణమే నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. దరఖాస్తులు లేకుండా ఎట్లైతే నిషేధిత జాబితాలో చేర్చారో అట్లనే తొలగించాలని అన్నారు.

## లోకల్ బాడీ ఎన్నికల ఫీవర్

విజయవాడ, ఆంధ్రప్రదేశ్ లో మరో రెండు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలయ్యే అవకాశం ఉండటంతో రాజకీయ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. గ్రామాలు, మండలాలు, పట్టణాల్లో ఇప్పటికే ఎన్నికల ఏర్పాట్లపై కసరత్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలను ఏ విధానంలో నిర్వహించాలనే అంశం కూడా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈవీఎంల కంటే బ్యాలెట్ పేపర్ విధానానికే ప్రాధాన్యం ఇవ్వాలనే ఆలోచన ముందుకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.స్థానిక ఎన్నికలకు అవసరమైన స్థాయిలో ఈవీఎంలు అందుబాటులో లేకపోవడం బ్యాలెట్ వైపు మొగ్గు చూపడానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. బ్యాలెట్ విధానంలో ఓటరు అభ్యర్థుల గుర్తులు, పేర్లను చూసి తనకు నచ్చిన వ్యక్తికి ఓటు వేయాల్సి ఉంటుంది. అందువల్ల అభ్యర్థి వ్యక్తిగత పరిచయం, గ్రామంలో చేసిన పని, స్థానిక సమస్యలపై అవగాహన వంటి అంశాలకు ప్రాధాన్యం పెరిగే అవకాశం ఉంటుంది. అయితే ఓటింగ్ విధానం ఒక్కటే ఎన్నికల ఫలితాలను నిర్ణయించదు. ప్రజల అభిప్రాయం, అభ్యర్థుల బలం, పార్టీ సంస్థాగత సామర్థ్యం, స్థానిక సమస్యలు వంటి అనేక అంశాలు ప్రభావం చూపుతాయి.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి, తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమికి మధ్య పోటీపై ఆసక్తి నెలకొంది. బ్యాలెట్ విధానం తమకు అనుకూలంగా ఉంటుందని వైసీపీ వర్గాలు భావిస్తున్నట్లు రాజకీయ చర్చల్లో వినిపిస్తోంది. అయితే గ్రామస్థాయిలో ఓటర్లు తమ ప్రాంతానికి ఎవరు మెరుగైన సేవలు అందించగలరనే విషయాన్ని ప్రధానంగా పరిశీలించే అవకాశం ఉంది.కూటమి విషయానికి వస్తే సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం దృష్టి పెడుతోందనే ప్రచారం ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు కూడా స్థానిక రాజకీయాలపై ప్రభావం చూపవచ్చనే అంచనాలు ఉన్నాయి. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య కూటమి సమన్వయం కూడా ఎన్నికల సమయంలో కీలకంగా మారవచ్చు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, సాగునీరు, విద్య, ఉపాధి వంటి స్థానిక అవసరాలపై ప్రజల దృష్టి ఉంటుంది. ప్రభుత్వం చేపట్టిన పనులు తమ ప్రాంతానికి ఎంతవరకు ఉపయోగపడ్డాయో ఓటర్లు అంచనా వేసే అవకాశం ఉంది. అదే సమయంలో స్థానిక అభ్యర్థుల వ్యక్తిగత ప్రతిష్ఠ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల బ్యాలెట్ విధానం అమలైతే ఒక పార్టీకి స్వయంచాలకంగా ప్రయోజనం కలుగుతుందని చెప్పడం కష్టం. ఎన్నికల ఫలితాలను నిర్ణయించేది చివరకు ప్రజల తీర్పే. గ్రామస్థాయిలో తమకు దగ్గరగా ఉన్న సమస్యలను ఎవరు పరిష్కరిస్తారనే అంశమే ఓటర్ల నిర్ణయంపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంది. దీంతో రాబోయే స్థానిక ఎన్నికలలో ఏ పార్టీ గెలుస్తుంది అన్న విషయం పై సర్వత్ర ఉత్కంఠత నెలకొంది..

# ఐక్యగానంలో సన్నాయి నొక్కులు



హైదరాబాద్,ఐక్యంగా ఉండడం ఒక ఎత్తు. ఐక్యంగా ఉన్నట్లు కనిపించడం మరొక ఎత్తు. ఈ రెండూ పర్వాలేదు. కానీ, లేని ఐక్యతను ఉన్నట్లుగా భ్రమింప చేయడం కోసం తాపత్రయపడడం- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పార్టీలకు పెద్ద తలనొప్పిగా మారుతోంది. అంతరంగంలో లేని పరస్పర గౌరవాలను, ఆదరాభిమానాలను, బహిరంగ వేదికల మీద టన్నులు కొద్ది ప్రదర్శించడం ఈ నాయకులకు తప్పడం లేదు.ఒక పార్టీని మరొకరు పొగడడంలోనే వారి ప్రసంగాలు సగం నిండిపోతున్నాయి. సింపుల్ గా చెప్పాలంటే ఐక్యత అనేది ఎన్డీఏ కూటమి పార్టీలకు ఒక పెద్ద వీక్ పాయింట్ గా మారింది. అలవిమాలిన ఐక్యగానం ద్వారా.. కూటమి పార్టీల పెద్దలు.. ఒక్క విషయం మాత్రం అన్యాపదేశంగా స్పష్టం చేస్తున్నారు.తమ మూడు పార్టీలు కలిసికట్టుగా ఉంటే తప్ప.. వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవడం తమకు ఎప్పటికీ సాధ్యం కాదని వారు గుర్తించారు. అందుకే తమ మైత్రీబంధంలో చిన్నచిన్న పొరపొచ్చాలు తలెత్తినా కూడా వాటిని బయటకు కన్పడనివ్వకుండా ముందుకు సాగుతున్నారు.ఎన్డీయే కూటమిలో ప్రధానంగా మూడు పార్టీలు ఉన్నాయి. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రాజ్యం చేస్తున్నారు గనుక. కీలక పార్టీగా తెలుగుదేశమే ఉంది. వారి సామర్థ్యం, నిజాయితీ మీద భారతీయ జనతాపార్టీ పెద్దలకు పెద్దగా గౌరవం లేదు. భారతీయ జనతాపార్టీ కేంద్రంలో అధికారంగా ఉంది గనుక.. రాష్ట్రంలో ప్రభుత్వం సజావుగా మనుగడ సాగించాలన్నా, అప్పులు పుట్టించుకోగల వాతావరణం మెరుగ్గా ఉండాలన్నీ.. కేంద్రంలోని పెద్దల ఆశీస్సులు పుష్కలంగా అవసరం కాబట్టి.. తెలుగుదేశం వారు బిజెపిని మోస్తున్నట్టుగా కనిపిస్తుంది.ఇక జనసేన సంగతి సరేసరి. తెలుగుదేశం, బిజెపి ఇద్దరినీ ఆకాశఆనికెత్తేస్తూ.. ఆ ఇద్దరు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలలో లేకపోతే ఈ దేశం ఏమైపోయి ఉండేదో అని ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంటుంది. ఈ మూడు పార్టీల మధ్య ఐక్యత ఉన్నదో లేదో అనుమానం పుట్టించేలాగా.. వీరు పరస్పర ప్రేమానురాగాలను కురిపించుకుంటూ ఉంటారు.అరవింద సమేత సినిమాలో ఒక డైలాగు ఉంటుంది. 'నువ్వు ఏదైతే బయటకు అంటున్నావో' అది నువ్వు కాదు- అని హీరోయిన్ చెబుతుంది. అంటే, మన అంతరంగంలో ఉండే వ్యక్తిత్వాన?న భావసంచలనాన్ని దాచుకుంటూ మనం బయటకు మరో రకంగా ప్రవర్తిస్తూ ఉంటాం.. అనే సైకాలజీ పాఠాన్ని ఈ సినిమా మనకు చెబుతుంది. ఈ సిద్ధాంతాన్ని అన్వయించి చూసినప్పుడు.. ఇంతగా తమలోని ఐక్యత గురించి డబ్బా కొట్టుకుంటున్న ఈ పార్టీలు నిజంగానే అంత మిత్రబంధంతో ఉన్నాయా? అనే అనుమానం కలగక మానదు.చంద్రబాబును ముఖ్యమంత్రి పదవిలో కలకాలం చూసుకుంటూ తరించడానికే తాను ఉన్నట్టుగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఉంటారు. ఆయన నాయకత్వం ఈ రాష్ట్రానికి ఇంకా అనేక దశాబ్దాల పాటు నిరంతరాయంగా కావాలని ఆయన సెలవిస్తుంటారు. పవన్ కల్యాణ్- 'శాశ్వత డిప్యూటీ ముఖ్యమంత్రి' అనే హోదాను ప్రేమిస్తున్నారో ఏమో అర్థం కాని సంగతి. ఈ విషయంలో నారా లోకేష్ ప్రదర్శించే గిమ్మిక్కులు ఇంకా చిత్రమైనవి. అత్యంత నాటకీయతకు అవి ప్రధాన కేంద్రాలుగా కనిపిస్తుంటాయి. 'ఆ మధ్య నేను ఒక జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇస్తున్నాను.ఒక ప్రశ్నకు జవాబుగా 2029లో మా మూడు పార్టీలు కలిసే పోటీచేస్తాయని చెప్పాను.. ఆ ఇంటర్వ్యూ చూసిన పవన్ అన్నయ్య నా మీద కోప్పడ్డారు. వచ్చే ఎన్నికలకు వరకు మాత్రమే ఎందుకు పరిమితం అయ్యావ్.. రాబోయే పదిహేనేళ్లపాటూ, కనీసం మరో మూడు నాలుగు ఎన్నికల వరకు తమ కూటమి కలిసే ఉంటుందని చెప్పాలి కదా.. అని తనను మందలించినట్టుగా మసాలా జోడించి చెబుతుంటారు.వీరు ప్రదర్శించే ఐక్యత, ఆలపించే బృందగానం ఒక ఎత్తు అయితే.. ఈ పార్టీల మధ్య విభేదాల గురించి ఎవరైనా ప్రశ్నించినప్పుడు స్పందించే తీరు మరో ఎత్తు. పవన్ తన సొంత పార్టీ వారి మీదనే తరచూ విరుచుకుపడుతుంటారు.కూటమి ఐక్యతకు భంగం కలిగించే ఏ ఒక్క చర్యను కూడా సమర్థించను.. అంటూ సొంత పార్టీ కార్యకర్తల నైతికతను ఆయన ప్రశ్నార్థకం చేస్తుంటారు. క్షేత్రస్థాయిలో, నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ వారి పెత్తనాలకు లోబడి, వారి మోచేతినీళ్లు తాగుతూ గడపాలా? అనే అంతర్మధనంలో జనసేన సగటు కార్యకర్త నలిగిపోతున్నప్పటికీ పవన్ కల్యాణ్ కు కనిపించదు.బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలులో తెలుగుదేశం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తమ పట్ల, జనసేన పట్ల ఎంత అమర్యాదకరంగా ప్రవర్తిస్తున్నాడో తెలియజెబుతూ ఒక రేంజిలో ఫైర్ అయ్యారు.తాను ఎన్ని అవమానాలనైనా భరిస్తాను గానీ.. తనను నమ్మి తన వెంట జనసేనలోకి వచ్చిన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోంటే మాత్రం చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. తదనంతర పరిణామాల్లో ఒంగోలు రాజకీయాల్లో శాంతిని నెలకొల్పడానికి రెండు పార్టీల వారు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. సర్దుకుపోవాల్సిందిగా దామచర్లకు కూడా పార్టీ అధిష్ఠానం చెప్పనున్నట్టు తెలుస్తోంది.బాలినేని పుణ్యమాని ఒక్క నియోజకవర్గంలో విభేదాల తీవ్రత బయటపడింది గానీ.. నిజానికి రాష్ట్రంలో అనేక చోట్ల పరిస్థితులు ఇలాగే ఉన్నాయి. నివురు గప్పిన నిప్పులా రాజుకుంటున్నాయి. ఏ క్షణంలో భగ్గుమంటాయో తెలియని పరిస్థితి. ఇలాంటి స్థితిలో ఐక్యంగా ఉన్నట్టుగా కనిపించడం ఈ పార్టీలకు కత్తి మీది సామే.మూడు పార్టీలు ఒక్కటిగా ఉంటే తప్ప.. తమలో తమకు పొసగని విషయాలు ఎన్ని ఉన్నప్పటికీ.. ఐక్యంగా అడుగులు వేస్తే తప్ప.. జగన్మోహన్ రెడ్డిని ఎదిరించడం తమకు సాధ్యం కాదని పరోక్షంగా చాటిచెప్పడం ద్వారానే.. ఈ పార్టీలు తమ తొలి ఓటమిని అంగీకరించాయి.నేతిబీరకాయలో నెయ్యిలాగా.. వీరి ఐక్యతా కూటమిలో ఐక్యత కూడా బ్రహ్మపదార్థం అవుతుందా అనే ప్రశ్నలకు ఆస్కారం ఏర్పడుతోంది. వీరి ఐక్యత నిజం కావొచ్చు, అబద్ధం కావొచ్చు. కానీ.. జట్టుగా ఉండలేకోతే, కొనసాగలేకపోతే.. రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి విజయాన్ని నమోదు చేయడం మాత్రం అసాధ్యం అనే అభిప్రాయమే ప్రజల్లో సర్వత్రా వ్యక్తం అవుతోంది.

# కమలానికి ఎదురు గాలి!

న్యూఢిల్లీ,ఇటీవల వివిధ రాష్ట్రాలలో రెండు కమలం కోటలను కోల్పోవడం, ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా సొంత రాష్ట్రం గుజరాత్ లోని మంజలపూరులో ఆ పార్టీ తక్కువ మెజారిటీతో గెలవడం చూస్తే దేశవ్యాప్తంగా అధికార కమల దళానికి ఎదురు గాలి వీస్తున్న సంకేతాలు రావడం గమనార్హం. నీట్ పరీక్ష పత్రాల లీకేజీ విద్యార్థులతోబాటు కొత్తగా ఏర్పడిన బొద్దింకల పార్టీ (సిజెపి) దేశ రాజధాని ఢిల్లీ, పాట్నా సహా వివిధ రాష్ట్రాల్లో జరిపిన ఉధృత ఆందోళనల దరిమిలా కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పూర్వరంగంలో వచ్చిన ఫలితాలు కమలనాథులకు మింగుడు పడటం లేదు. విద్యార్థులమీద లాఠీఛార్జి, దమనకాండకు ఎవరు ఆదేశాలు ఇచ్చారో ప్రభుత్వం వెల్లడించాలని కాంగ్రెస్, తదితర ప్రతిపక్షాలు నిలదీయడం, గందరగోళం, నిరసనల మధ్య లోక్సభ, రాజ్యసభలు పదే పదే వాయిదా పడటంవల్ల ఎలాంటి ఉత్పాదక కార్యకలాపాలు లేకుండా, పెక్కు బిల్లులు ఎలాంటి చర్చలేకుండా మూజువాణి ఓటుతో ఆమోదం పొంది పార్లమెంటు వాయిదా పడటం గమనార్హం. రాజ్యసభ గనులు, ఖనిజాల (సవరణ)బిల్లును మాత్రం ఆమోదించింది. నరేంద్ర మోడీ ప్రధానిగా వున్న గత 12 ఏళ్లలో ఉత్తర, తూర్పు, పశ్చిమ రాష్ట్రాలకు చెందిన 3.7 లక్షల ఓటర్లు ఇచ్చిన అనూహ్య తీర్పు పాలక బిజెపికి గట్టి హెచ్చరిక. ఈ ఫలితాలు ఆయా నియోజకవర్గాలకేగాక దేశవ్యాప్తంగా ఇప్పుడు వీస్తున్న ప్రభుత్వ వ్యతిరేక గాలులకు నిదర్శనం.కమలం పార్టీకి గత 12ఏళ్లుగా గట్టి మద్దతుదారులుగా ఉన్న అగ్ర వర్ణం, మధ్యతరగతులు, పట్టణ విద్యాధికులు క్రమంగా ఆ పార్టీకి దూరం అవుతున్న విషయం నీట్ వ్యతిరేక ఆందోళనలు, ఉప ఎన్నికల ఫలితాలతో తేటతెల్లమవుతోంది. బీహార్లో 1995నుండి కమలం పార్టీ కంచుకోటగా వున్న బంకిపూర్ (మునుపు పాట్నా ఈస్ట్) పట్టణ నియోజకవర్గంలో ఓటమి కమలనాథులకు శరాఘాతమే. మౌలిక సదుపాయాల లేమి, పౌర సౌకర్యాలు అధ్వానంగా ఉండటం, పాలకుల నిర్లక్ష్యానికి నిరసనగా ఆగ్రహోదగ్రులయి పట్టణ ఓటర్లు ఈ దిమ్మతిరిగే తీర్పు ఇచ్చారు. మాటలు కోటలు దాటుతున్నా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనలో బీహార్, భారత ప్రభుత్వాలు విఫలం కావడంతో నిరుద్యోగ యువతలో అసహనం పెరుగుతున్నది. నీట్ వంటి పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం, లీకేజీలవల్ల తాము కష్టపడి చదివినా ప్రయోజనం లేదని నిరాశతో పలువురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా రు. విద్యార్థులు, యువతలో ఆత్మవిశ్వాసం పెంచాల్సిన ప్రభుత్వాలు వారిని అణచివేసే ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. బంకిపూర్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నితిన్ నబీన్ బిజెపి జాతీయ అధ్యక్షుడు కావడంతో ఆ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో జన్ సురాజ్ పార్టీ స్థాపకుడు, వివిధ రాష్ట్రాల్లో, వివిధ పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా పనిచేసిన ప్రశాంత్ కిషోర్ బరిలోకి దిగి తన ప్రసంగాలతో ఓటర్లను ఆకట్టుకొని విజయం సాధించారు.ప్రతిపక్ష ఆర్జెడికి యాదవ, దున్నుగా ఉన్న ముస్లింలు ఇటీవల గణనీయంగా మజ్లిస్ పార్టీ వైపు మొగ్గుచూపడం ఆ పార్టీ విజయ అవకాశాలను దెబ్బ తీస్తున్నది. బ్రాహ్మణుడు అయిన ప్రశాంత్ కిషోర్ ఈ పరిస్థితిని తనకు అనుకూలంగా మలుచుకోగలిగారు. బీహార్ ముఖ్యమంత్రిగా 20ఏళ్ల పాటు పని చేసిన నితీశ్ కుమార్ను ఈసారి కూడా సిఎంగా కొనసాగిస్తామని ఎన్నికల ముందు నమ్మబలికి కొన్నినెలల్లో ఆయనను గద్దె దింపడాన్ని నమ్మకద్రోహంగా ప్రజలు పరిగణిస్తున్నారు. పరిపాలన, విద్య, అభివృద్ధి పనులు చేసే ప్రత్యామ్నాయ నాయకత్వం ఉంటే జనం అటే మొగ్గుతారని బంకీపూరు ఫలితం విదితం చేస్తున్నది. 9 నెలల క్రితం నితీశ్ సారథ్యంలో 243 అసెంబ్లీ స్థానాలకు జరిగిన సాధారణ ఎన్నికల్లో 202 స్థానాలు గెలిచిన బీహార్లో నితీశ్ను కమల నాథులు వెన్నుపోటు పొడిచిన ఫలితం. నితీశ్ను తదితర నేతలను వయసు పైబడిన




సాకుతో తప్పించిన మోడీ తనకు ఆ సూత్రాన్ని వర్తింపజేయాలని చాలా మంది కోరుతున్నారు. గతంలో అగ్రవర్ణాలకే పరిమితమయిన బిజెపి బిసిలు, దళితులలో తన ప్రభావాన్ని, బలాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తు న్నా ఇంకా సఫలం కాలేకపోతోంది. మోడీ బిసి అని చెబుతున్నా వారిని ఆకర్షించే ప్రయత్నాలు ఫలించలేదు. కమలం పార్టీలో అన్ని వ్యవహారాలు 'ఏకో నారాయణ' అన్న రీతిలో ప్రధాని మోడీ కార్యాలయం చక్కబెడుతున్నది.రాష్ట్ర ప్రభుత్వాలను, పార్టీని నియంత్రిస్తున్నా.. ఇదేమి అని ప్రశ్నించే సాహసం ఎవరికీ లేదు. సంఘ పరివారం పెద్దలు అధికార కేంద్రీకృతం కావడాన్ని అంగీకరించలేకపోయినా బహిరంగంగా నోరు మెదపడం లేదు. నీట్ వ్యతిరేక ఆందోళనల్లో పాల్గొన్న యువత మన వాళ్లేనని, వారితో చర్చించాలని చెప్పడం తప్ప చేసింది యేమీ లేదు. మధ్య ప్రదేశ్లోని దాతియా స్థానంలో హస్తం పార్టీ గెలవడం ఆ పార్టీకి ఊరట. మధ్య ప్రదేశ్ మాజీ హోం మంత్రి, బలమైన స్థానిక నాయకుడు నరోత్తమ మిశ్రాకు కమలం టికెట్ ఇవ్వకపోవడం తీవ్ర అసంతృప్తికి, హింసాత్మక ఘటనలకు దారితీసిన ఫలితమే ఈ ఓటమి అంటున్నారు. కాగా మోడీ, అమిత్ షాల సొంత రాష్ట్రం గుజరాత్లో మంజల్పూర్ ఉపఎన్నికలో గెలవడం కమల నేతలకు కొంత ఊరట. గతంలో వచ్చిన 76% ఓట్లు 67 శాతానికి తగ్గడం గమనార్హం.నిజానికి కమలం పార్టీ అధోప్రస్థానం గత లోక్సభ ఎన్నికల్లోనే ప్రారంభమయినది. ఈసారి 400 స్థానాలు ఖాయమని ఊదరగొట్టి 411 స్థానాలకు పోటీచేసి కేవలం 240 స్థానాలకు పరిమితం కాగా, చంద్రబాబు తెలుగుదేశం 16, నితీశ్ జెడి(యు) 12 స్థానాలతో అందించే ప్రాణవాయువు తో మోడీ ప్రభుత్వం మనుగడ సాగిస్తున్నది. బీహార్, పశ్చిమ బెంగాల్ ఎన్నికల విజయాలతో ఎదురులేదనుకున్న మోడీ బృందానికి విద్యార్థులు, యువత తమ భవిష్యత్తు కోసం చేసే పోరాటాలు, బొద్దింకల పార్టీ ఆందోళనలు కలవరం కలిగిస్తున్నాయి. వచ్చే ఏడాదిలో జరిగే యుపి, ఉత్తరాఖండ్ శాసనసభ ఎన్నికలు కమలనాథులకు సవాలే. అందుకే పంజాబ్లో అకాలీదళ్తో మళ్లీ జత కట్టి, అక్కడ అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్లమెంటు పార్టీని చీల్చి, రాఘవ్ చద్దా వర్గాన్ని కమలంలో కలిపేసుకున్నారు. బెంగాల్లో తృణమూల్ కాంగ్రెసు పార్లమెంటు పార్టీని చీల్చి త్రిపుర పార్టీలో విలీనం చేయించారు. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెచ్చరిల్లడం, అధిక ధరలతో జీవన వ్యయం పెరిగి బతుకులు దుర్భరంగా మారాయి. ఈ సమస్యలను పరిష్కరించకుండా అరకొర చర్యలతో ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నారు.

## నగరంలో అత్యాధునిక డెర్మ క్లినిక్

అత్యాధునిక పద్ధతిలో డెర్మటాలజీ చికిత్సలు అందించే ఆసుపత్రి ని నగరంలో అందుబాటులోకి తెస్తున్నట్లు వీకే కొరియన్ డెర్మ వ్యవస్థాపకులు కార్తీక్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రణయ్ రెడ్డి తో కలిసి వివరాలు వెల్లడించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత తీవ్ర విమర్శలు

హైదరాబాద్,సామాజిక న్యాయం పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెడుతున్నారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. తెలంగాణ రక్షణ సేన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆమె, మంత్రివర్గంలో బీసీలు, మహిళలు, ఎస్సీ/ఎస్టీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని దుయ్యబట్టారు. 56 శాతం ఉన్న బీసీలకు కేవలం ముగ్గురికే, మహిళలకు ఇద్దరికే మంత్రి పదవులు ఇవ్వడం అన్యాయమన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 6న 'సామాజిక న్యాయ సంకల్ప సభ' నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మేము సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ పెట్టిన తర్వాతే ముఖ్యమంత్రి సామాజిక న్యాయం గురించి మాట్లాడటం మొదలుపెట్టాడు. మా సభ తర్వాత కచ్చితంగా సామాజిక తెలంగాణ గురించి మాట్లాడే అనివార్యత వస్తుందని చెప్పాం. ఇప్పుడు అదే జరిగింది. 31 నెలలుగా మాట్లాడని ముఖ్యమంత్రి మా ఒత్తిడి కారణంగా సామాజిక న్యాయం అనే మాట మాట్లాడుతున్నారు. మేము తీసుకొచ్చిన అనివార్యత కారణంగానే అధికారంలో ఉన్న పార్టీ దిగివచ్చి సామాజిక న్యాయం అంటోంది. కానీ ముఖ్యమంత్రి సామాజిక అన్యాయం అనాల్సింది పోయి సామాజిక న్యాయం అన్నట్లు అనిపిస్తోంది. ఎందుకంటే ఆయన చేసేదే సామాజిక అన్యాయం. కానీ సామాజిక న్యాయం అంటాడని అన్నారు.నిజంగా సామాజిక న్యాయంపై చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గంలో 16 మంది ఉంటే ముగ్గురు మాత్రమే బీసీలు ఉంటారా? ఏడుగురు మాత్రమే బీసీలు ఉన్నారు. అందరికీ మంత్రి పదవులు సాధ్యమా అంటే ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు కదా? వాళ్లలో మీకు ఎవరు కూడా అర్హత ఉన్నవాళ్లలాగ కనిపించలేదా? ఇద్దరు ఆడబిడ్డలకు మంత్రి పదవులు ఇచ్చామని చెబుతున్నారు. అది 33 శాతం అవుతుందా? తెలంగాణ ఉద్యమకారురాలు విజయశాంతి ని ఎమ్మెల్సీ చేసి సైలెంట్ చేశారు. ఆమెకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు? అందుకే ఈ ముఖ్యమంత్రి సామాజిక న్యాయం అంటే మనం నమ్మవద్దు. మేక వన్నె పులి మాదిరిగా ఆయన సామాజిక న్యాయం అంటున్నాడని అన్నారు.ఇటీవల అడ్వయిజరీ పదవులు వీహెచ్ కి, శశిధర్ రెడ్డి కి ఇచ్చారు. కానీ వీహెచ్ కి చాలా తక్కువ జీతం, తక్కువ ర్యాంక్ ఇచ్చారు? కాంగ్రెస్ లో ఎప్పటి నుంచో ఉండి మేము చిన్ననాటి నుంచి కూడా రాజీవ్ గాంధీ జయంతి నిర్వహిస్తున్న వ్యక్తి వీహెచ్. ఆయనకు తక్కువ జీతం, తక్కువ ర్యాంక్ ఇచ్చారు. శశిధర్ రెడ్డికి మాత్రం రెండున్నర లక్షల జీతం ఇచ్చారు. ఎందుకు వారిద్దరిలో అంత వత్యాసం? దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ఆర్టీఐ కమిషనర్లు ఇస్తే వారిలో ఒక్క బీసీ కూడా లేదు. పైగా ఆర్టీఐ కమిషనర్ భార్యను చిత్రపురి కాలనీ సోసైటీలో మెంబర్ ను చేశారు. చిత్రపురి కాలనీ వాళ్లకు న్యాయం చేస్తానని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఊదరగొట్టారు. 52 జడ్జిమెంట్లు ఉన్నా సరే వారికి న్యాయం చేయటం లేదు. సంబంధం లేని వాళ్లకు సోసైటీలో పదవులు ఇచ్చారు. ఎటు పక్క చూసిన సరే అగ్రకులాలకు చెందిన వారికే పదవులు ఇస్తున్నారు. ఈ ముఖ్యమంత్రి మాట్లాడేది సామాజిక న్యాయం, కానీ చేసేది అటవీక న్యాయం. అడవిలో బలమైన జంతువుదే రాజ్యం. మనం అలా ఉండకూడదని సోసైటీగా ఉండాలని అనుకున్నాం. మాటల్లో కాకుండా చేతల్లో సామాజిక న్యాయం అనేది చేసి చూపాలి. గత రెండేళ్లలో 5 లక్షల 96 వేల కోట్ల బడ్జెట్ పెడితే బీసీల కోసం ఖర్చు చేసింది 5 వేల 5 వందల కోట్లే. అంటే ఒక్క శాతం మాత్రమే బీసీల కోసం ఖర్చు చేశారంటే ఎంత అన్యాయం. బీసీల జనాభా ఎంత? మీరు ఖర్చు చేసింది ఎంత? మహిళలపై కూడా మీకు గౌరవం లేదు. గాంధీ భవన్ లో ఎంతమంది మహిళలు పదవుల కోసం ధర్నా చేశారు? ప్రియాంక గాంధీ పోటీ చేస్తే మీరంతా వెళ్లి గెలిపించుకుంటారు. కానీ మీనాక్షి నటరాజన్ ను మాత్రం ఈ ముఖ్యమంత్రే కుట్ర చేసి ఓడిస్తాడు. ఇదేనా మీరు చెప్పే సామాజిక న్యాయం, మాటల్లో కాదు చేతల్లో ఉండాలి. యాదగిరి గుట్టలో డిప్యూటీ సీఎం గారిని కింద కూర్చోబెట్టి అవమానించారు. ఎంపీ వంశీ కి కనీసం పుష్కరాల ఇన్విటేషన్ కూడా ఇవ్వలేదు. బీసీ బిడ్డలు మంత్రి వాకిటి, కొండా సురేఖలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘోరంగా అవమానించారు. పొంగులేటి కన్నా సీనియర్ అయిన కొండా సురేఖను అవమానించలేదా? లంబాడాలు మినిస్టర్ గా లేని ఏకైక కేబినెట్ మీదేనని ఆరోపించారు.

## జూబ్లీహిల్స్, బంజారాహిల్స్లో కొత్త గా వన్వేలు..

హైదరాబాద్,నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిన వన్వే నిబంధనలతో వాహనదారులు అయోమయం, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గందరగోళంలో కొత్త మార్గాల్లో ప్రయాణించాల్సి రావడం, ఆఫీసులు, ఇళ్లకు చేరుకోవడానికి ఉద్యోగులకు అదనంగా సమయం పడుతోంది. సాధారణంగా వెళ్లే దారులు మూసివేయడంతో గల్లీ రోడ్లలోకి వాహనాలు మళ్లుతున్నాయి. దీంతో చిన్నచిన్న రహదారుల్లోనూ భారీగా ట్రాఫిక్ జామ్లు ఏర్పడుతున్నాయి.వన్వే నిబంధనల కారణంగా తమ ప్రయాణ దూరం పెరిగిందని వాహనదారులు చెబుతున్నారు. దీంతో పెట్రోల్, డీజిల్ ఖర్చులు కూడా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సుల్లో ప్రయాణించే వారు సైతం మారిన మార్గాల కారణంగా ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు రెండేళ్లపాటు కొనసాగితే పరిస్థితి ఎలా ఉంటుందోనని నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసి, వాహనదారులకు ఇబ్బందులు తగ్గించాలని కోరుతున్నారు.

## విజయవంతంగా మానవత శాంతి ర్యాలీ

చిట్వేలి, మానవత ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలనే ధ్యేయంతో 2004 పశ్చిమగోదావరి జిల్లా జగ్గారెడ్డిగూడెంలో108 మంది సభ్యులతో వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించి నేడు రాష్ట్ర వ్యాప్తంగా 18 జిల్లాలలో, 145 మండలాలలో విస్తరించి మానవత సేవా కార్యక్రమాలను అత్యంత పవిత్రంగా నిర్వహిస్తున్నది. కుల మతాలకు అతీతంగా అందరూ మమేకమై శాంతి సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలనే తలంపుతో, మానవత వారోత్సవాల్లో భాగంగా మానవత చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో చిట్వేలి పి ఎమ్ శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు పర్యవేక్షణలో పి.ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి చిట్వేలి బస్టాండ్ నందు గల ఎన్టీఆర్ విగ్రహం వరకు ఉన్నత పాఠశాల విద్యార్థులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం గా ఏర్పడి, ప్రపంచ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ర్యాలీ అనంతరం విద్యార్థులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ డైరెక్టర్ తురక రంగారెడ్డి, తిరుమల విశ్వనాథం, కన్వీనర్ కరింబాయి గారి సాయిరాం, చైర్మన్ వీరాంజనేయులు, కో చైర్మన్ కుంభగిరి మునిరావు, సలహా సంఘం సభ్యులు కావేరి చంద్ర, జనార్దన్ రావు (జానీ), పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎస్ఐ వెంగయ్య, కానిస్టేబుల్ విజయ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో గణేష్ మండపాలన్నింటికీ ఉచిత కరెంట్



కరీంనగర్ : కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక మండపాలన్నింటికీ ఉచితంగా కరెంట్ ను అందించాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. అందుకు అయ్యే కరెంట్ బిల్లులన్నీ కరీంనగర్ కార్పొరేషన్ చెల్లిస్తుందని ప్రకటించారు. భక్తియుత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఏటా దాదాపు 2 వేల గణేశ్ మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. గత మూడేళ్లుగా ఈ మండపాలకు వినియోగిస్తున్న కరెంట్ ఛార్జీలను మొత్తం బండి సంజయ్ కుమార్ తన సొంత డబ్బులు వెచ్చించి చెల్లిస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించిన నేపథ్యంలో గణేశ్ మండపాల కరెంట్ బిల్లులన్నీ కార్పొరేషన్ చెల్లించాలని నిర్ణయం తీసుకోవడం విశేషం.కరీంనగర్ పర్యటనలో భాగంగా 21వ డివిజన్ విద్యానగర్ లోని శ్రీరాంనగర్ కాలనీలో కోటి రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కమిషనర్ ప్రపుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ. తనను గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ.22 వేల కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అందులో 5 వేల కోట్లతో జాతీయ రహదారులను నిర్మించినట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి రూ.5 లక్షల చొప్పు నిధులు ఇచ్చానని, రాబోయే రోజుల్లో పెద్ద మొత్తంలో నిధులిచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తానని చెప్పారు.మరోవైపు తనను నమ్మి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను బీజేపీకి అప్పగించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు 100 రోజుల్లోనే రూ.840 కోట్ల యూసీఎఫ్ నిధులను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే స్మార్ట్ సిటీ పేరుతో రూ.940 కోట్ల నిధులు తెచ్చి కరీంనగర్ ను అభివృద్ధి చేసినట్లు వివరించారు. వరంగల్ కు సైతం స్మార్ట్ సిటీ నిధులొచ్చినప్పటికీ అక్కడ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తనపై నమ్మకం ఉంచిన కరీంనగర్ ను అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణలో తెలుగు రాష్ట్రాల్లోనే అగ్రభాగాన ఉంచేందుకు శాయాశక్తుల క్రుషి చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రస్తుతం అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా కార్పొరేటర్లంతా కలిసికట్టుగా ఉంటూ కరీంనగర్ ను అభివృద్ధి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం అనంతరం 16వ డివిజన్ లక్ష్మీపూర్, మల్కాపూర్ కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.

# విద్యుత్ రంగంలో సరికొత్త విప్లవం..

హైదరాబాద్ : టీజీఎన్‌పీడీసీఎల్, టీజీఎస్పీడీసీఎల్ సంస్థలు త్వరలోనే స్మార్ట్ మీటర్ల అమలుకు ముందుకు సాగనున్నాయని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ వెల్లడించారు. స్మార్ట్ మీటర్లతో విద్యుత్ బిల్లులు పెరుగుతాయనే అభిప్రాయాలు వాస్తవదూరమని, ఈ సాంకేతికత వినియోగదారులకు మరింత పారదర్శకతను అందిస్తుందని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని హైటెక్స్ – నోవాటెల్‌లో జరిగిన ఇండియా ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో 2026లో 'మాడ్రనైజింగ్ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్: స్మార్ట్ గ్రిడ్స్ ఫర్ ఎ రిలయబుల్ పవర్ ఫ్యూచర్' అంశంపై జరిగిన ప్యానెల్ చర్చలో ఆయన పాల్గొన్నారు. టీజీఎస్పీడీసీఎల్‌లో అమలు చేస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సు (ఏఐ), నెట్‌వర్క్ మ్యాపింగ్, స్మార్ట్ మీటరింగ్ తదితర కార్యక్రమాలను వివరించారు. స్మార్ట్ మీటర్లు కేవలం ఆదాయ పరిరక్షణకే కాకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయాలను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు దోహదపడతాయని జితేష్ వి. పాటిల్ తెలిపారు.

వినియోగదారులు ఫిర్యాదు చేయకముందే సమస్యలను గుర్తించి పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగం, బిల్లింగ్ వివరాలను వినియోగదారులు ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షించుకోవచ్చని చెప్పారు. వినియోగదారుల డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం నేపథ్యంలో పటిష్ఠమైన సాంకేతిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన ఐటీ బృందం ద్వారా డేటా గోప్యతను కాపాడుతున్నామని భరోసా ఇచ్చారు. టీజీఎస్పీడీసీఎల్‌లో విద్యుత్ వ్యవస్థ పనితీరుపై రోజువారీగా సమగ్ర విశ్లేషణలు నిర్వహిస్తున్నామని సీఎండీ తెలిపారు. ఏఐ ద్వారా తక్కువ సమయంలో భారీ స్థాయిలో డేటాను విశ్లేషించి, నష్టాలను తగ్గించడంతో పాటు వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని చెప్పారు. గతంలో అంతరాయాలు, లోపాలను గుర్తించి చర్యలు తీసుకునేవారని, ప్రస్తుతం ఒక వారంలో జరిగిన అన్ని ట్రిప్పింగ్స్‌ను విశ్లేషించి వాటి



మూలకారణాలను గుర్తిస్తున్నామని తెలిపారు. సమస్యాత్మక ఫీడర్లను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు.ఎండ్ – టు – ఎండ్ నెట్‌వర్క్ మ్యాపింగ్ పూర్తి : జూలైలో సంస్థ విద్యుత్ నెట్‌వర్క్‌కు సంబంధించిన ఎండ్ – టు – ఎండ్ మ్యాపింగ్‌ను పూర్తి చేసిందని జితేష్ వి. పాటిల్ వెల్లడించారు. వినియోగదారు యూఎస్‌సీ నంబర్ ఆధారంగా ఏ పోల్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్, సబ్‌స్టేషన్, ఫీడర్, విద్యుత్ మూలం నుంచి సరఫరా జరుగుతుందో ఖచ్చితంగా గుర్తించే సామర్థ్యాన్ని సంస్థ సాధించిందన్నారు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్‌ను శాస్త్రీయంగా విశ్లేషించి, అవసరమైన చోట సామర్థ్య పెంపు పనులను వేగంగా చేపట్టే అవకాశం ఏర్పడిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలోని ప్రధాన పట్టణ ప్రాంతాల్లో భూగర్భ విద్యుత్ కేబులింగ్ విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సీఎండీ తెలిపారు. దీనివల్ల తాత్కాలిక విద్యుత్ అంతరాయాలు తగ్గడంతో పాటు నగర మౌలిక వసతుల అభివృద్ధికి కూడా తోడ్పడుతుందని పేర్కొన్నారు. సమ్మిట్‌లో తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ట్రాన్స్‌కో సీఎండీ డి. కృష్ణ భాస్కర్, టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు, సంస్థ పరిధిలోని 21 సర్కిళ్ల డివిజనల్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఏపీ బీజేపీకి నబీన్ మార్క్ క్లాస్ !

విజయవాడ:ఏపీ బీజేపీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది అన్న విమర్శలు ఉన్నారు. ఎవరు సారధ్యం వహించినా అలాగే సీన్ కనిపిస్తోంది. ఏ మాత్రం ఎత్తి గిల్లడం లేదు, అధికారంలో ఉన్నా కూడా తమ బలాన్ని పెంచుకోలేకపోతోంది. దాంతో జాతీయ నాయకత్వం అయితే కొంత అసంతృప్తితో ఉంది అంటున్నారు. బీజేపీకి బలం పరిమితంగా ఉంటోంది. పొత్తులు ఉంటే గెలుస్తోంది, లేకపోతే డిపాజిట్లు తెచ్చుకోవడం కష్టం అవుతోంది. ఈ రోజున ఏపీ అసెంబ్లీలో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, అలాగే కేంద్రంలో ముగ్గురు ఎంపీలు బీజేపీకి ఉన్నారు అంటే అదంతా పొత్తు మహిమ అని ఎవరైనా చెప్పేస్తారు. మరి సొంతంగా బలం పెంచుకునేది ఎపుడు అన్నదే జాతీయ నాయకత్వం అంతర్మధనంగా ఉంది.

పట్టు సాధించకుండా :

బీజేపీ ఎక్కడా పట్టు సాధించలేని స్థితిలో ఉంది. కొత్తగా పెట్టిన జనసేన కూడా కొన్ని ప్రాంతాలలో తమకు ఓటు బ్యాంక్ బలంగా ఉందని నిరూపించుకుంటోంది. కానీ బీజేపీ మాత్రం ఫలానా చోట్ల గట్టిగా ఓట్లు తెచ్చుకోగలమని చెప్పలేకపోతోంది. ఇదే జాతీయ నాయకత్వాన్ని వేధిస్తున్న ప్రశ్నగా ఉంది. కాపు సామాజిక వర్గం నుంచి కన్నా లక్ష్మీ నారాయణ, సోము వీర్రాజులను ప్రెసిడెంట్ చేసినా కమ్మ సామాజిక వర్గం నుంచి హరిబాబు పురంధేశ్వరిలను అధ్యక్షులుగా చేసినా బీసీ సామాజిక వర్గం నుంచి పీవీఎన్ మాధవ్ కి చాన్స్ ఇచ్చినా కూడా బీజేపీ పరిస్థితిలో మార్పు అయితే లేదు. కొత్తగా ఒక్క ఓటు సంపాదించలేకపోతోంది అని అంటున్నారు.

చేరికలు ఏవీ :

ఏపీలో ఎక్కువగా చేరికలు టీడీపీలో జరిగాయి. ఆ తరువాత ఎంతో కొంత జనసేన కూడా లాభపడుతోంది. కానీ అధికారంలో ఉండి కూడా బీజేపీలో చేరికలు ఎందుకు లేవు అన్న ప్రశ్నలకు జవాబు అయితే లేదు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి రాయలసీమలో కూడా బీజేపీ ఎమ్మెల్యే సీట్లు సాధించింది. అనంతపురం ధర్మవరం నుంచి సత్య కుమార్ యాదవ్ గెలిచి మంత్రి అయ్యారు. అలాగే కర్నూలు జిల్లాలో కూడా బీజేపీ నుంచి ఒక డాక్టర్ ఎమ్మెల్యే అయ్యారు. అలాగే మరో చోట బీజేపీ జెండా పాతింది. కానీ సీమ నుంచి బలమైన సామాజిక వర్గంగా ఉన్న రెడ్లను పార్టీ వైపుగా ఆకర్షించలేకపోతున్నారు అని అంటున్నారు.

మంత్రులు ఉన్నా కూడా :

బీజేపీకి కేంద్ర మంత్రివర్గంలో ఏపీ నుంచి శ్రీనివాసవర్మ మంత్రిగా ఉన్నారు.



అలాగే రాష్ట్ర కేబినెట్ లో సత్య కుమార్ యాదవ్ ఉన్నారు. ఇక ఏపీ కోటా నుంచి రాజ్యసభకు బీసీ నేత ఆర్ క్రిష్ణయ్యకు చాన్స్ ఇచ్చారు. మరి ఈ సమీకరణలు ఏవీ బీజేపీ బలపేతానికి పనిచేయలేదా అన్న చర్చ కూడా సాగుతోంది. తెలంగాణా బీజేపీలో ఎంతో మంది నాయకులు కనిపిస్తారు. అక్కడ గడచిన ఎన్నికల్లో రెండు పదుల ఓటు షేర్ దక్కింది. ఎంపీలు ఎనిమిది మంది గెలిచారు. మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు గెలిచారు. ఇందతా బీజేపీ సొంతంగా చేసిన పోరాటం ఫలితంగానే జరిగింది అని గుర్తు చేస్తున్నారు. ఏపీలో ఆ స్థాయిలో కాకపోయినా కీలక నేతల నియోజకవర్గాలలో అయినా పటిష్టంగా ఉందా అంటే జవాబు అందరికీ తెలిసిందే అని అంటున్నారు.

జనంలోకి వెళ్ళండి :

ఈ నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తొలి సారి ఏపీ టూర్ కి వచ్చారు. విశాఖ వేదికగా నిర్వహించిన కీలక సమావేశంలో ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేసం చేశారు. ప్రజల్లో నిరంతరం మమేకం కావాలని కోరారు. అంతే కాదు పార్టీ కార్యకర్తలతో అనుసంధానం కావాలని సూచించారు ఈ రెండూ చేస్తేనే పార్టీ బాగు పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తోంది అని అన్నారు. వాటిని జనంలోనికి తీసుకుని పోవాల్సిన బాధ్యత పార్టీదే అని అన్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారు అన్నది గుర్తించి వారి ఆలోచనలకు తగిన విధంగా పనిచేయాలని కోరారు. బూత్ లెవెల్ నుంచి పార్టీని పటిష్టం చేయాలని కూడా కోరారు. మొత్తం మీద చూస్తే సంస్థాగతంగా ఏపీ బీజేపీ బాగుపడాలన్న ఆరాటం అయితే జాతీయ నాయకత్వంలో కనిపించింది.

# వైసీపీకి దెబ్బ పడుతుందా... ఆ బిల్లు భయంతోనే ?

అమరావతి,ఏపీలో వైసీపీకి 2029 ఎన్నికలు చాలా ముఖ్యం అన్న సంగతి తెలిసిందే. వైసీపీ అంటే ఏకశిలా సదృశ్యమైన పార్టీ. అక్కడ ఒక్కరే నాయకుడు. అదే వైఎస్ జగన్. ఆయన ఇమేజ్ వైసీపీకి కొండంత అండ. జగన్ తోనె పార్టీ అంటూ సాగుతుంది. ఇపుడు ఎపుడూ నాయకులు అంతా అదే గట్టిగా నమ్ముకుని ముందుకు సాగుతున్నారు. అయితే వారికి కొంత ఊరట ఉపశమనం తమ పార్టీ అధినాయకుడు జగన్ జనంలోకి వెళ్తే కనుక జనాలు వెల్లువలా తరలివస్తున్నారు. అలాగే 40 శాతం ఓటింగ్ షేర్ పార్టీకి ఉంది. తొలి రెండేళ్ళలో కూటమి పట్ల ఎంతో కొంత వ్యతిరేకత ఉంది, మరో పది శాతం ఈ మూడేళ్ళ వ్యవధిలో సమకూర్చుకుంటే అధికారం తమదే అన్న ధీమా ఉంది. అయితే ఇవన్నీ ఆశలూ ఆరాటంగానే ఉంటాయి. రాజకీయాల్లో ఎపుడూ రెండు రెండూ కచ్చితంగా నాలుగు అయితే కానే కాదు, అందుకే వైసీపీలో కంగారు కలవరం చెలరేగుతున్నాయని అంటున్నారు.

కూటమి విడిపోదు అన్నది :

ఏపీలో టీడీపీ కూటమి అయితే 2029 ఎన్నికల్లో కలసే ఉంటుంది. విడిపోయే సమస్య అయితే లేదు, జనసేనలో అసంతృప్తి ఉందని వారు వేరుగా ఉంటారు అని వైసీపీ భావిస్తే మాత్రం పప్పులో కాలేసినట్లే. నిజానికి ఆ సంగతి ఆ పార్టీ పెద్దలకూ తెలుసు అని అంటారు. మరి కూటమిగా వస్తే ఒంటరిగా వైసీపీ పోరాటం చేస్తే ఓడించి గద్దెనెక్కడం సాధ్యమేనా అన్నది పెద్ద ప్రశ్న. మూడు పార్టీలకూ బలం ఉంటుంది. దాంతో ఎంత యాంటీ ఇంకెంబెన్సీ ఉన్నా వైసీపీ కంటే ఎక్కువగానే ఓటు షేర్ కూటమికి దక్కుతుందని విశ్లేషణలు ఉన్నాయి. పైగా చంద్రబాబు వ్యూహాలు పవన్ కళ్యాణ్ ఇమేజ్ ఆయన బలమైన సామాజిక వర్గం కేంద్రంలో బీజేపీ అండదండలు అన్నీ కూటమికి సానుకూల వాతావరణాన్నే అందిస్తాయని అంటున్నారు. మరి కూటమిని ఓడించాలి అన్నది అసాధ్యమా అంటే కాదు కానీ అది జరగాలి అంటే వైసీపీ వైపుగా భారీ ఎత్తున ఓటు సునామీనే జరగాలి. అలాంటి పరిస్థితి ఏపీలో ప్రస్తుతం ఉందా అన్నదే పెద్ద ప్రశ్న.

కూటిమికే అడ్వాంటేజ్ :

ఇక వైసీపీలో ఉన్న మరో భయం ఏమిటి అంటే డీలిమిటేషన్ బిల్లు అని అంటున్నారు. ఈ బిల్లుని పార్లమెంట్ లో ఎలాగైనా ఆమోదింపచేసుకుని 2029 ఎన్నికలకు వెళ్లాలని కేంద్రంలోని బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఈ మధ్యనే తెలంగాణాకు చెందిన బీజేపీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ మహిళా బిల్లు డీలిమిటేషన్ బిల్లు ఆమోదించుకుని 2029 ఎన్నికలకు వెళ్తామని ప్రకటించారు. దానిని బట్టి చూస్తే బీజేపీ పట్టుదల ఎంతగా ఉందో అర్ధం అవుతోంది. మరి ఆ బిల్లు కనుక చట్ట రూపం దాలిస్తే ఏపీలో కూటమి పార్టీలు నెత్తిన పాలు పోసినట్లే అని అంటున్నారు. ఇపుడున్న



175 సీట్లు కాస్తా ఏ 250 సీట్లుగానో అవుతాయి. అపుడు మిత్రులు మధ్య పొరపొచ్చాలు ఉండవు, అంతా హ్యాపీగా కలసి పోటీకి దిగుతారు అని అంటున్నారు.

చిన్న నియోజకవర్గాలుగా :

ప్రస్తుతం ఏపీలో ఉన్న అసెంబ్లీ సీట్లు మరింత చిన్నవిగా మారుతాయి. అంతే కాదు ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు నాలుగు మండలాలు ఉంటే వైసీపీకి మెజారిటీ వచ్చే మండలాలను వేరు చేసి రెండుగా చీలిస్తే రెండు చోట్ల ఆ పార్టీ ఓటమికి గురి అవుతుంది అన్నది కూడా ఉంది. అంతే కాదు మహిళా రిజర్వేషన్లు 33 శాతం కొత్తగా వస్తాయి. వాటిని కూడా ఎక్కడ ఇవ్వాలో కూటమి చేతుల్లో ఉంటుంది. అలాగే మామూలు రిజర్వేషన్ నియోజకవర్గాలలో కూడా మార్చాల్సి ఉంటుంది. అది కూడా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో వారికే అనుకూలం అవుతుందని అంటున్నారు. అలా వైసీపీ గెలిచే సీట్లు బలమైన నాయకులు ఉండే సీట్లు చెల్లా చెదురు అవుతాయన్న భయం అయితే ఆ పార్టీలో ఉందని అంటున్నారు ఇక చిన్న నియోజకవర్గాలుగా మారితే అధికార పార్టీకి గెలుపు మరింత ఈజీ అవుతుందని కూడా విశ్లేషిస్తున్నారు.

అయినా మద్దతు :

ఇంత ఆందోళన వైసీపీ నేతలలో ఉంది అని ప్రచారంలో ఉన్నా కూడా వైసీపీ డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు ఇస్తోంది. మరి ఇది రాజకీయ అనివార్యత లేక మరేమిటి అన్నదే చర్చగా ఉంది. మరో వైపు చూస్తే కూటమికి అన్నీ మంచి శకునములే అన్నట్లుగా డీలిమిటేషన్ బిల్లు కనుక చట్ట రూపం దాలిస్తే వైసీపీకి అసలైన అగ్ని పరీక్ష మొదలవుతుందని అంటున్నారు. అయితే ప్రజలలో వ్యతిరేకత భారీ స్థాయిలో ఉన్నపుడు ఎన్ని ముక్కలుగా నియోజకవర్గాలను కొట్టినా అన్ని చోట్లా ఉండేది అదే ప్రజలు కాబట్టి కూటమిని ఓడించి వైసీపీని గెలిపిస్తారు అన్న నమ్మకంతో కూడా ఆ పార్టీ ఉంది అని అంటున్నారు.

# స్పీడ్ పెంచిన గంటా...చాన్స్ కోసమేనా ?



విశాఖ:అసెంబ్లీలో వరసబెట్టి ప్రశ్నలు వేస్తున్నారు సీనియర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు. ఆయన విశాఖ జిల్లాకు సంబంధించిన ప్రజా సమస్యలను సభ ముందు ఉంచుతున్నారు. అంతే కాదు పలు సందర్భాలలో ప్రభుత్వ విధానాలకు మద్దతుగా మాట్లాడుతున్నారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ క్రిష్ణం రాజు ఆయనకు మైక్ ఇస్తున్నారు. దాంతో గంటా అసెంబ్లీలో ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు. గతంలో గంటా పెద్దగా స్పందించేవారు కాదు అన్న విమర్శలు ఉండేవి. ఇటీవల కాలంలో ఆయన వైఖరి మారింది అని అంటున్నారు. గంటా జోరు పెంచడం మీద అయితే విశాఖ జిల్లాతో పాటు టీడీపీలో రాజకీయంగా చర్చ సాగుతోంది.

జిల్లా సమస్యలతో :

గంటా భీమిలీ నియోజకవర్గం ప్రతినిధి. అక్కడ నుంచే ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు. సాధారణంగా ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల సమస్యల గురించే ఎక్కువగా ప్రస్తావిస్తూంటారు. అయితే గంటా మంత్రిగా గతంలో పనిచేసి ఉండడంతో ఆ అనుభవంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యల మీద అవగాహనతో మాట్లాడుతున్నారు. విశాఖ ఉత్తరం పశ్చిమం నియోజకవర్గాల పరిధిలో ఉన్న విశాఖ ఎయిర్ పోర్టులో ఉద్యోగాలు కోల్పోయిన సిబ్బంది సమస్యలను గంటా అసెంబ్లీలో తాజాగా ప్రస్తావించారు. విమానాశ్రయం క్లోజ్ కావడంతో వారంతా ఉపాధి కోల్పోయారు అని ఆయన సభ దృష్టికి తెచ్చారు. వందలలో వారు ఉన్నారని వారికి కొత్త విమానాశ్రయంలో అకామిడేట్ చేయాల్సి ఉందని కూడా సూచించారు.

ఫోకస్ పెట్టి మరీ :

ఇక జిల్లా రాజకీయాల్లో కూడా గంటా చురుకుగా ఉంటున్నారు. వైసీపీ మీద విమర్శలు చేయడంతో పాటు డోస్ పెంచుతున్నారు. ఈ మధ్యనే ఆయన వైసీపీ మీద తీవ్ర విమర్శలు చేశారు. భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ వైసీపీకి ఎలా దక్కుతుందని ప్రశ్నిస్తూ ఈ విషయంలో ఆ పార్టీ ఎంత తగ్గి ఉంటే అంత మంచిది అని సూచనలు చేశారు. ఇలా రాజకీయంగా గంటా ఫుల్ యాక్టివ్ గా ఉన్నారు. ఇక అసెంబ్లీలో అనేక అంశాలతో అటు టీడీపీ పెద్దల దృష్టిలోకి వెళ్తున్నారు అని అంటున్నారు. త్వరలో ఏపీ మంత్రి వర్గ విస్తరణ జరుగుతుంది అని ప్రచారం సాగుతున్న నేపథ్యంలో గంటా స్పీడ్ పెంచారని అంటున్నారు. తన నియోజకవర్గంలో ఆయన గట్టిగా తిరుగుతూ ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని కూడా బాగానే చేపడుతున్నారు.

సెంటిమెంట్ కూడా ఉంది :

ఈ ఎన్నికలతో తాను తప్పుకుని తన కుమారుడు రాజకీయ వారసుడిగా రంగంలోకి దించాలని గంటా చూస్తున్నారు. అయితే మంత్రి హోదాలోనే పదవీ విరమణ చేస్తే హుందాగా ఉంటుందని భావిస్తున్నారు అని అంటున్నారు. అంతే కాదు మంత్రిగా ఉంటే తన కుమారుడికి సీటు ఈజీగా వస్తుందని నమ్ముతున్నారు. పైగా మంత్రిగా భీమిలీ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడితే అది భవిష్యత్తులో కుమారుడికి ఎంతగానో కలసి వస్తుందని కూడా అంచనా వేస్తున్నారు.

గతం మాటెలా ఉన్నా ప్రస్తుతం గంటా టీడీపీ హైకమాండ్ గుడ్ లుక్స్ లో ఉన్నారు అని అంటున్నారు. ఇతర ఎమ్మెల్యే మాదిరిగా ఆయన వైసీపీ వారితో చెట్టాపట్టాల్ వేయడం లేదు, వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం లేదు, పైపెచ్చు తన నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలకు అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరం అయిన భూముల సేకరణ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవహారాన్ని కొలిక్కి తెచ్చి శభాష్ అనిపించుకుంటున్నారు. గూగుల్ వంటి పెద్ద ప్రాజెక్టుకు వేలది ఎకరాలు ఆ విధంగానే భీమిలీలో సేకరణ సాధ్యమైంది అని గుర్తు చేస్తున్నారు. మరి గంటా పడుతున్న శ్రమకు రిజల్ట్ ఉంటుందా అంటే వెయిట్ అండ్ సీ.

# బాండ్ పేపర్ రాసిస్తా.. తెలంగాణలో గెలిచేది బీజేపీయే : ధర్మపురి అర్వింద్



హైదరాబాద్, తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న వార్తలపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పష్టత ఇచ్చారు. హైదరాబాద్ నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, నేతల మధ్య ఎలాంటి లొల్లి లేదని తేల్చి చెప్పారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, అసెంబ్లీ ఎన్నికలు, రాష్ట్ర రాజకీయాలపై ఆయన తనదైన శైలిలో మాట్లాడారు.

పొత్తుల్లేకుండానే అధికారంలోకి..

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఏ ఇతర పార్టీతో పొత్తు లేకుండానే తెలంగాణలో అధికారంలోకి వస్తుందని అర్వింద్ ధీమా వ్యక్తం చేశారు. కావాలంటే ఈ విషయాన్ని బాండ్ పేపర్‌పై కూడా రాసిస్తానంటూ వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ మూడింట రెండొంతుల మెజారిటీ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

రేవంత్ రెడ్డి పర్యటనపై విమర్శలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను ఎంపీ అర్వింద్ తీవ్రంగా తప్పుపట్టారు. 25 రోజుల పాటు సుదీర్ఘ పర్యటన చేపట్టడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ఇదే సమయంలో తన కుటుంబ నేపథ్యంపై వస్తున్న వ్యాఖ్యలకు స్పందిస్తూ.. తమ నాన్న సహకారం లేకుండా గతంలో యూపీఏ-1, యూపీఏ-2 ప్రభుత్వాలు లేవని, అలాంటప్పుడు తన తండ్రి పేరు చెప్పుకోవడంలో ఎలాంటి తప్పు లేదని స్పష్టం చేశారు.

ఎన్నికల పోటీ, పార్టీ నిర్ణయం

పార్టీలో పదవుల కేటాయింపు, రాబోయే ఎన్నికల్లో పోటీ అంశాలపై కూడా అర్వింద్ మాట్లాడారు. జాతీయ ఆఫీస్ బేరర్లలో తెలుగు వారికి ప్రాతినిధ్యం ఉందని, అన్ని వేళలా అన్ని రాష్ట్రాలకూ పదవులు దక్కవని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేయాలా లేదా ఎంపీగా బరిలోకి దిగాలా అనేది బీజేపీ అధిష్టానమే నిర్ణయిస్తుందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ఏ సీటుకు బీ-ఫామ్ ఇస్తే దాన్నుంచే పోటీకి దిగుతానని స్పష్టం చేశారు. అలాగే కొత్తగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓట్లు పోయిన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

Edited, Printed, Published & owned by KOTAGIRI CHANDRA SHEKAR, Published From, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001, Printed at KOTAGIRI GRAPHICS & KOTAGIRI OFFSET PRINTER, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001. Editor: KOTAGIRI CHANDRA SHEKAR, RNINo. TELTEL/2022/86880, Cell:9440164140